Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక






సంపుటి : 26 | సంచిక : 218 | హైదరాబాద్ | బుధవారం 01 జులై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# బిచ్కుంద దావఖానాలో అక్రమాలు

## పక్కదారి పడుతున్న ప్రభుత్వ మందులు



### సమయపాలన పాటించని డాక్టర్లు అధికారులు

### కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీత కష్టాలు

**బాన్సువాడ, జూన్ 30 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సెవలందించి వారికి ఉచితంగా సరఫరా చేయాల్సిన మందులను బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావఖానాలో పనిచేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగులు బ్లాక్ మార్కెట్ కు తరలించి విక్రయించి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్షలు వెల్లు వెత్తుతున్నాయి,ఈ తాతంగానికి కారకులైన వారిని గుర్తించి శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నాట్లు తెలుస్తుంది,ఇదే కాకుండా ఇక్కడ పని చేస్తున్న అధికారులు, డాక్టర్లు సరైన సమయానికి రావడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు,దవాఖానాలోపనులు మొత్తం కాం ట్రాక్టు ఉద్యోగులతో చక్కబేడుతున్నట్లు వినికిడి,రాష్ట్ర సరిహద్దులకు దగ్గరగా ఉన్న ఈ దవాఖానలో సూపరిండెంట్ ఓ ఉద్యోగి ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతున్నట్లు సమాచా రం, ఇకనైనా ఇక్కడ జరుగుతున్న అక్రమాలను గుర్తించి వారిపై పై అధికారులు చర్యలు తీసుకుని బిచ్కుంద ప్రజలకు మెరుగైన సేవాలదించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



## ఢిల్లీ దర్బార్‌కు ఆర్‌ఆర్ ట్యాక్స్!

### తెలంగాణను ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్

బలహీనవర్గాలకు అన్యాయం

ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే ఉన్నాయి

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ సర్కారే: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నబిన్

ఘట్‌కేసర్‌లో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

2లో



## ట్రంప్‌కు భారీ షాక్

జన్మతః పౌరసత్వ రద్దు ఉత్తర్వుల కొట్టివేత

అమెరికా సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

63 మెజార్టీతో రద్దు చేసిన న్యాయస్థానం

సుప్రీంలో ట్రంప్‌కు రెండో ఎదురుదెబ్బ

గతంలో గ్లోబల్ సుంకాలను రద్దు

వాషింగ్టన్, జూన్ 30: అమెరికా సుప్రీం కోర్టు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్‌నిచ్చింది. వలస విధానాల సంస్కరణల్లో ట్రంప్ తీసుకున్న జన్మతః పౌరసత్వ (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) రద్దు నిర్ణయాన్ని మంగళవారం సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఆ వివాదాస్పద ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను రద్దు చేసింది. దేశ రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం దేశంలో జన్మించే ప్రతి బిడ్డకూ పౌరసత్వం పొందే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. ఈ చారిత్రాత్మక తీర్పు అమెరికా వలస విధానాలపై, లక్షలాది వలసదారుల కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. గతేడాది జనవరిలో

- మిగతా 2వ పేజీలో



# ఇది రైతు ప్రభుత్వం

## 30 నెలల్లో రూ.1.75 లక్షల కోట్లు వెచ్చించాం

కంచెవేసి ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత అన్నదాతలదే

కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానీయం

భాజపా ఆటలు తెలంగాణలో సాగవు

వరిసాగు తగ్గించి రైతులు మెట్ట పంటలు వేయాలి

రైతుభరోసా పంపిణీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'ప్రజా ప్రభుత్వం 30 నెలల పాలనలో రూ. 1.75 లక్షల కోట్లు వెచ్చించి రైతులు ఆత్మగౌరవంతో బతికేలా చేసింది. వ్యవసాయాన్ని పండుగలా తీర్చిదిద్దింది. ఈ ప్రభుత్వాన్ని కంచె వేసి కాపాడుకునే బాధ్యత మీదే' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కర్షకులను ఉద్దేశించి అన్నారు. 'భారాస నేతలు బయలుదేరి కేసీఆర్‌ను మించి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఆయన అధికారంలోకి రావాలని జనం కోరుకుం టున్నారట. ఎవరు కోరుకుంటున్నారు? అధికారం లో ఉండి ఆయన చేసిందేమీ లేదు. అన్ని సంస్కృతులనూ నాశనం చేశారు. ఆయన మళ్లీ వస్తే ఇంతకుముందు మాదిరే భార్యాభర్తల ఫోన్లు వినడం తప్ప ఏమీ చేయరు. మేము అలా వినం. ఆయన్ను తిరిగి అధికారంలోకి రానీయబోం. వస్తే రాష్ట్రమంతా ఆగమాగమవుతుంది' అని అన్నారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతుభరోసా పంపిణీ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. "కేసీఆర్ తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకొని నిరుద్యోగులను మోసం చేశారు. మేం 30 నెలల్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నాం. నాడు వరి వేస్తే.. ఉరే అని కేసీఆర్ బెదిరించి రైతుల పంటను కొనలేదు. ఆయన మాత్రం ఫామ్‌హౌస్‌లో వరి పండించి క్వింటాలు రూ. 4,200 చొప్పున అమ్ముకున్నారు. అలాగే బెంగాల్ మాదిరిగా రాష్ట్రంలో భాజపా ఆటలు సాగవు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల, కేసీఆర్ పదేళ్ల పాలనలో... మా ప్రజాప్రభుత్వ 30 నెలల పాలనలో ఎవరేమి చేశారో చర్చించడానికి మేము సిద్ధం. దీని కోసం శాసనసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

- మిగతా 2వ పేజీలో



## రైతుల ద్రోహి రేవంత్

రైతుభరోసా నిధులు రూ.30 వేల కోట్లు ఎగ్గొట్టాడు

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, జూన్ 30: కేసీఆర్ రైతు బాంధవుడైతే.. రేవంత్‌రెడ్డి ఎప్పటికీ రైతు ద్రోహి.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులు ఎగ్గొట్టడమే

- మిగతా 2వ పేజీలో



## సింధూ జలాల నిలిపివేతపై పాక్ అక్కసు

భారత్ చర్యపై అక్కడి మంత్రుల ప్రేలాపనలు

సైనిక చర్య తప్పదంటూ కవ్వింపు చర్యలు

అయినప్పటికీ ఏమాత్రం తలొగ్గని భారత్

జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టీకరణ

ఇస్లామాబాద్, జూన్ 30: సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ బుట్టదాఖలు చేయడంతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరవుతున్నది. ఒప్పందం విషయంలో యుద్ధానికైనా సిద్ధమేనంటూ కవ్వింపు లకు పాల్పడుతున్నది. తాజాగా మంగళవారం మరోసారి భారత్‌పై ప్రేలాపనలు చేసింది. సింధూ జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాకిస్థాన్ మంత్రి ముసాదిక్ మాలిక్ అక్కసు వెళ్లగక్కాడు. జలాల నియంత్రణకు భారత్ ప్రయత్నిస్తున్నదనేది ఆయన వాదన. పాకిస్తాన్‌లోకి చుక్క నీరు కూడా రానీయకుండా భారత ప్రధాని నరేంద్ర మోదీ అడ్డుకుంటున్నారని అక్కడి మంత్రి

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ ఏరోస్పేస్ రాజధాని

2లో

యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీ

ప్రపంచ పటంలో అగ్రస్థానంలో హైదరాబాద్


ఆకాశంలో ఎగురుతున్న 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర

వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో..

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# రైతు వంచన సభ

### యాసంగి రైతుబంధు ఎగ్గొట్టి.. వానాకాలానికి వేస్తానంటూ మోసం



- 7 రకాల సన్నాలకే బోనస్ అంటూ దగా
- లక్షలోపు కూడా రైతు రుణమాఫీ చెయ్యలే
- యూరియా యాప్ తెచ్చి రేవంత్ నాటకాలు
- మాజీమంత్రి హరీశ్‌రావు

జడ్చర్ల, జూన్ 30: సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో రైతు ఆశీర్వాద సభ అని పెడుతున్నాడని, అది ఆశీర్వాద సభ కాదు రైతుల వంచన సభ అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి రైతును వంచిస్తూనే ఉన్నాడన్నారు. దళారుల చేతిలో, రైస్‌మిల్లర్ల చేతిలో సీఎం రేవంత్ తోలుబొమ్మ అని, యాసంగి రైతుబంధు ఎగ్గొట్టి ఇప్పుడు వానాకాలం రైతుబంధు వేస్తానని మోసం చేస్తున్నాడని విమర్శించారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ అని చెప్పి, లక్ష లోపు ఉన్నవాళ్లకు కూడా

- మిగతా 2వ పేజీలో

# ట్రంప్‌కు భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ రెండోసారి దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ట్రంప్ జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. తద్వారా దేశవ్యాప్తంగా అక్రమంగా వలసదారులు లేదా తాత్కాలిక వీసాలపై ఉన్న విదేశీయుల పిల్లలకు అమెరికా పౌరసత్వాన్ని నిరాకరించడం ఈ ఆర్డర్ ప్రధాన ఉద్దేశం. తల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరైనా అమెరికా పౌరుడు లేదా శాశ్వత నివాసి (గ్రీన్‌కార్డ్‌దారు) అయి ఉంటేనే వారి పిల్లలకు పౌరసత్వం ఇవ్వాలని ట్రంప్ భావించారు. ఈ క్రమంలో ఆ ఆర్డర్ వివాదాస్పదమైంది. రద్దు ఉత్తర్వులు సరికాదంటూ సుప్రీం కోర్టులో పెద్దఎత్తున పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై తాజాగా తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం 6–3 మెజారిటీతో ఆర్డర్ ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్ మాట్లాడుతూ.. పౌరసత్వ నిబంధనను మార్చే అధికారం దేశాధ్యక్షుడికి లేదని తేల్చిచెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు దేశంలో జన్మించిన ప్రతి బిడ్డకు పౌరసత్వం ఇవ్వాలని భావించారని, వారి ఆశయాన్ని అత్యున్నత న్యాయస్థానం కాపాడి తీరుతుందని స్పష్టం చేశారు. ఆర్డర్ అమలులోకి వచ్చి ఉంటే ఏటా అమెరికాలో పుట్టే దాదాపు 2,50000 మంది పిల్లలపై ప్రభావం పడేదని, లక్షలాది కుటుంబాలు తమ శిశువుల పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు ఇబ్బంది పడేవారని తెలిపారు. మరోవైపు, కేసు విచారణకు స్వయంగా ట్రంప్ స్వయంగా హాజరు కావడం విశేషం. ఆ దేశ చరిత్రలో ఒక దేశ అధ్యక్షుడు సుప్రీంకోర్టు మౌఖిక వాదనలకు వ్యక్తిగతంగా హాజరుకావడం ఇదే మొదటిసారి. ట్రంప్‌నకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగలడం ఇది రెండోసారి. అంతకుముందు ఫిబ్రవరిలో గ్లోబల్ టారిఫ్‌లు చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు కొట్టిపడేసిన సంగతి తెలిసిందే.

# రైతుల ద్రోహి రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. యూరియా కొరత నుంచి రైతుల దృష్టిని మళ్లించేందుకే ఆశీర్వాద సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ 30 నెలల ముదనష్టపు పాలనలో వ్యవసాయాన్ని దండగలా మార్చి రైతుల గొంతు కోస్తున్నారని మండిపడ్డారు. రైతుభరోసా సాయం కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని గ్యారెంటీలతో గారడీ చేసి.. అధికారంలోకి వచ్చాక ఒకటి, రెండు ఎకరాలకే అరకొరగా నిధులు విడుదల చేసి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. నాలుగుసార్లు రైతుభరోసా నిధులు ఎగ్గొట్టి 70 లక్షల మంది రైతుల ఉసురు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీని పావలా వంతు కూడా చేయకుండా అన్నదాతలను మోసం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమయమంతా ఢిల్లీ టూర్లకే సరిపోతుందన్నారు. రెండున్నర ఏళ్లలో 72సార్లు చేసిన ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. పనికిరాని మీటింగ్‌లకు ఖర్చు చేసిన డబ్బును ఆదా చేసి ఉంటే.. రైతులకు పెట్టుబడి సాయం దక్కేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఏరోస్పేస్ రాజధాని

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, జూన్ 30: ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ రాజధానిగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని నీటిపారుదల, పౌ ర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో మంగళ వారం జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్– 2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్‌ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణే కొత్త చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక ద ళం లో ఫైటర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రం గంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు. 'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అ త్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నా యి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హె లికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అ పాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్‌ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయార వుతున్నాయన్నారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వం గా ఎగురుతోంది' అన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్‌ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్–అండ్–ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయన్నారు. యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్ర పంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీ ర్చిదిద్దుతున్నాయన్నారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదా పు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చే యగా, గతేడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యా యమని మంత్రి పేర్కొన్నారు.

### తెలంగాణలో అంతర్జాతీయ పెట్టుబడులు

స్పెయిన్‌కు చెందిన ఐటీపీ ఏరో, కెనడాకు చెందిన ఎఫ్‌టీజీ ఏరోస్పేస్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీ యతకు నిదర్శనమన్నారు. ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందన్నారు. అ మెరికా, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, జపాన్, ఇజ్రాయెల్, కెనడా సంస్థలకు హైదరాబాద్ తొలి ఎంపిక అన్నారు. 'మీ తదుపరి తయా రీ కేంద్రం తెలంగాణ కావాలి. మీ తదుపరి పెట్టుబడి హైదరాబాద్‌లో ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం మీకు అనుమతులు ఇచ్చే ప్రభుత్వం మాత్రమే కాదు.. మీ విజయానికి భాగస్వామిగా నిలిచే ప్రభుత్వం' అని ఆయ న పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల నుంచి అధికార యంత్రాంగం వరకు పెట్టుబడిదారులకు 24 గంటలూ అందుబాటులో ఉం టామని హామీ ఇచ్చారు. 'ఏరోమార్ట్ హైదరాబాద్2026 కేవలం ఒక పారిశ్రామిక సదస్సు కాదు.. ప్రపంచ ఏరోస్పేస్ పటంలో తెలంగాణ శాశ్వత స్థానాన్ని ఖరారు చేసే చా రిత్రక వేదిక' అని మంత్రి పేర్కొన్నారు. డీఆర్డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధ నా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయానికి వచ్చే నెలలో శంకుస్థాపన, ఆదిలా బాద్‌లో పౌర–సైనిక అవసరాలకు అనువైన ఎయిర్‌ఫీల్డ్, కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో కేంద్ర ఆమోదం లభించనున్నాయన్నారు.

# సింధూ జలాల నిలిపివేతపై పాక్ అక్కసు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తమ నీటి హక్కులకు ముప్పు వాటిల్లితే ఊరుకునేది లేదని తాటాకు చప్పుళ్లు చేసి అంతర్జాతీయ సమాజంలో నవ్వుల పాలవుతున్నారు. సిందూ జలాల ఒప్పందం ప్రకారం తమకు దక్కాల్సిన నీటి వాటాను పరిరక్షించుకుని తీరుతామంటూ మంగమ్మ శపథం చేశారు. ఒకవైపు ఉగ్రవాదులకు స్థావరాలిస్తూ, ఉగ్రవాదాన్ని పోషిస్తూ, మరోవైపు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తుండటం విమర్శలకు తావిస్తున్నది. అదే ఉగ్రవాదుల మూక గతేడాది కశ్మీర్‌లోని పహల్గాంలో 21మంది భారతీయులను పొట్టనపెట్టుకున్న సంగతిని ఇప్పటికీ భారతపౌరులు ఎప్పటికీ మరచిపోరు. ఆ తర్వాతే భారత్ సిందూ జలాలను కట్టడి చేసిందన్న సంగతిని పాక్ మరువకూడదు. ఇదే వివాదంపై పాకిస్థాన్ మరో మంత్రి అట్టావుల్లా తరార్ కూడా స్పందించారు. జలాల వాటా అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమంటూ వివరించారు. ఒప్పందం చట్టబద్ధంగా అమలులో ఉందని, భారత్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందంటూ సన్నాయి నొక్కులు నొక్కారు.

# ఇది రైతు ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)



గుత్తా సుఖేందర్‌రెడ్డి, తుమ్మల, భట్టి, ఉత్తమ్, అజారుద్దీన్, అనిల్ కుమార్‌యాదవ్, కోదండరెడ్డిలు ఉన్నారు.

### అప్పుల కుప్పగా అప్పగించారు

2023 డిసెంబరు 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటునాటికి రూ.8.11 లక్షల కోట్ల అప్పు ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో 19 మంది ముఖ్యమంత్రులు రూ.69 వేల కోట్ల అప్పులు చేస్తే కల్వకుంట్ల చంద్రశేఖరరావు రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పు చేసి రాష్ట్రాన్ని నిండా ముంచారు. సర్పంచులకు నాడు రూ.వందల కోట్లు బకాయిలు పెట్టారు. దాని వల్ల చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. కేసీఆర్.. అప్పులతో పాటు అడ్డగోలుగా తప్పులు కూడా చేశారు. దిల్లీకి పోయే పరిస్థితి లేకుండా పోయింది. ఈ 30 నెలల్లో సమాజంలో గౌరవం పెంచుకుని, విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నాం. ఎప్పుడు ప్రజల్లోనే ఉంటున్నాం. మేం తప్పించుకుని తిరగడం లేదు. ఫామ్‌హౌస్‌ల్లో ఉండటం లేదు.

### రైతులకు అండగా..

రైతు భరోసాను రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచి ఇప్పటి వరకు రూ. 27 వేల కోట్లు రైతు ఖాతాల్లో వేశాం. ఈ విడతతో కలిసి రూ.36 వేల కోట్లు అవుతుంది. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. ఇప్పటివరకు దీనికోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. సన్న వడ్ల బోనస్ కోసం రూ.4 వేల కోట్లు, రైతు బీమాకు రూ.3,500 కోట్లు, యాంత్రీకరణకు రూ.2 వేల కోట్లు వెచ్చించాం. మోదీ.. సంజయ్, కిషన్‌రెడ్డికి మాత్రమే ఉద్యోగాలిచ్చారు

ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నారు. 24 కోట్ల ఉద్యోగాలు రావాలి.. వచ్చాయా? తెలంగాణలో బండి సంజయ్, కిషన్‌రెడ్డికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు. భాజపా అధ్యక్షుడు నితిన్ నబీన్ వచ్చే ప్రభుత్వం తమదే అంటున్నారు. ఏంది వచ్చేది? తెలంగాణలో ఆటలు సాగవు. ఇక్కడ పప్పులు ఉడకవు.

### ఎందుకు రాజీనామా చేయాలి?

దమ్ముంటే రాజీనామా చేయాలని భారాస నేతలు అంటున్నారు. ఎందుకు రాజీనామా చేయాలి? నేను ఉన్నది ఉన్నట్లు చెపుతా. చేసేదే చెపుతా.. అదే చేస్తా. కిరీటాలు పెట్టుకోవాలి.. వజ్ర వైడూర్యాలు సంపాదించాలని నాకు లేదు. పదవి శాశ్వతం కాదు.. మాట శాశ్వతం. మాట కోసం ఎంతకైనా నిలబడతాడు అన్న పేరు కోసం ప్రయత్నం చేస్తున్నా. అబద్ధాల పునాదులపైన ప్రభుత్వాన్ని నడపను.

### కాలానికి తగ్గట్లు వ్యవసాయం

ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ సారి వర్షాలు పడవని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. రైతులు కాలానికి తగ్గట్లుగా వ్యవసాయాన్ని మార్చుకోవాలి. వర్షాలను బట్టి పంటలు వేసుకోవాలి. వరి పంట సాగును తగ్గించి మెట్ట పంటలు వేయండి. 7 రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచాం. డిమాండ్ ఉన్న సన్న వడ్లను వేయాలని రైతులకు చెపుతున్నాం. 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద చెల్లిస్తాం. ఈ ప్రభుత్వం ప్రజలది.. రైతులది.. ఆడబిడ్డలది.. నిరుద్యోగులది. ఐదు వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారు. మరికొందరు మూసీ వద్దని, మెట్రో వద్దని, రీజినల్ రింగ్ రోడ్ వద్దని అంటున్నారు.. పొర్లు దండాలు పెట్టినా అన్ని పనులూ చేస్తా" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 1,600 రైతు వేదికల ద్వారా రైతులు వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 44.28 లక్షల మందికి రూ.2,482 కోట్ల విడుదల

వానాకాలం సీజన్ కోసం రైతులకు రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ల్యాప్‌టాప్‌లో మీట నొక్కి విడుదల చేశారు. మొదటి విడతలో రెండు ఎకరాల వరకు భూమి ఉన్న 44.28 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,482.02 కోట్లు వెంటనే జమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 73.32 లక్షల మంది రైతులకు చెందిన కోటిన్నర ఎకరాలకు రూ.9 వేల కోట్లు తొమ్మిది విడతల్లో అందజేస్తామని సీఎం తెలిపారు.

### గత ప్రభుత్వం కంటే రైతులకు ఏడాదికి రెండింతలు ఖర్చు చేశాం

భారాస ప్రభుత్వం తన పాలనలో రైతులకు రూ.2,88,670 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. నెలకు రూ.2,532 కోట్లు, సంవత్సరానికి రూ.30,384 కోట్ల చొప్పున రైతుల కోసం వెచ్చించింది. దీనికే ఆ పార్టీ నేతలు గొప్పలకు పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్, హరీశ్‌రావులు కట్టుకథలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలో రూ.1,56,496 కోట్లను రైతుల కోసం ఖర్చు చేసింది. నెలకు రూ.5,217 కోట్లను, సంవత్సరానికి రూ.62,604 కోట్లు ఖర్చు పెట్టాం. అంటే గత ప్రభుత్వం కంటే ఏడాదికి రెండింతలు ఖర్చు చేశాం. భారాస ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లు అప్పులు చేసింది. కేసీఆర్ చేసిన అప్పుల కోసం మా ప్రభుత్వం రూ.2,08,557 కోట్లను బ్యాంకులకు అసలు, వడ్డీ కింద కడుతూనే ఈ రెండున్నరేళ్లలో రూ.1,56,496 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశాం. ఒకవేళ కేసీఆర్ రూ.8లక్షల కోట్లు అప్పు చేసి ఉండకపోతే రెండున్నరేళ్లలో అప్పుగా చెల్లించాల్సిన డబ్బులను కూడా రైతుల కోసం ఖర్చు చేసేవాళ్లం. ఇద్దరు వ్యక్తులు రాష్ట్రం మీద పడి అబద్ధాలు, కట్టుకథలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ లెక్కలను చెబుతున్నాం. తప్పుడు ప్రచారం చేసే నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

### ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన నాటి భారాస ప్రభుత్వం

గత భారాస ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. ఎన్ని ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ధైర్యంగా ముందుకు పోతున్నాం. ఈ రోజు భారాస నేతలు రాష్ట్రంలో తిరుగుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. గత యాసంగిలో మాత్రం రూ.2 వేల కోట్లు రైతు ఖాతాలో జమ చేయలేదు. వాస్తవం ఒప్పుకొంటాం. ఆఖరి కిస్తీ ఇవ్వలేదు. దానికి బదులు రూ.5 వేల కోట్లు పెట్టి రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు కొన్నాం. రైతు బీమా కోసం రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రైతులు సుఖంగా ఉండడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదు. అధికారం పోవడంతో వారికి కడుపు మంటగా ఉంది.

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

# రైతు వంచన సభ

(మొదటి పేజీ తరువాయి)

చెయ్యలేదన్నారు. మంగళ వారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కనబడ్డ దేవుని మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చెయ్యకుండా దేవుళ్లనే మోసం చేసిన ఘనుడు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి జూటా మాటలతో పాలమూరు పరువు తీస్తున్నాడని పేర్కొన్నారు. రైతుబంధు పేరిట రూ.29,300 కోట్లు రైతులకు రేవంత్‌రెడ్డి బాకీపడ్డాడని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మతి ఉండి మాట్లాడుతాడో మతి లేక మాట్లాడతాడో అర్థం కాదన్నారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ అన్నారు. అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకే అన్నారు. ఇప్పుడు కేవలం 7రకాల వడ్లకే అంటున్నారని పేర్కొన్నారు. బోనస్ రూ.3 వేల కోట్లు, రైతుబంధు రూ.30 వేల కోట్లు ఎగ్గొటారని తెలిపారు. యూరియా కోసం రేవంత్‌రెడ్డి యాపులు తెచ్చి నాటకాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. అసెంబ్లీలో తరుగు పెడితే తోలు తీస్తా అని ప్రకటించిన సీఎం.. ఏ ఊరులో అయినా తరుగు లేకుండా ఒక్క బస్తా కొన్నారా అని ప్రశ్నించారు. దళారుల చేతిలో, రైస్ మిల్లర్ల చేతిలో రేవంత్‌రెడ్డి తోలు బొమ్మ అని ఆరోపించారు. రైతులకు 6 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తూ కోత పెట్టడానికే రైతు డిస్కం తెస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కమ్ అనేది రైతు 24 గంటల కరెంటుకి ఉరితాడు అవుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబీమా బంద్ అయ్యిందని, ఎల్ఐసీకి బీమా డబ్బులను రేవంత్‌రెడ్డి కట్టలేదన్నారు. 7,600 రైతు కుటుంబాలు రైతుబీమా కోసం ఎదురుచూస్తున్నాయని చెప్పారు. కరోనా వచ్చినా కరువు వచ్చినా కేసీఆర్ హయాంలో రైతు బంధు ఆగలేదని, 11 విడతల్లో 73 వేల కోట్ల రూపాయల రైతు బందు ఇచ్చాడు కేసీఆర్. రేవంత్ రెడ్డి వచ్చాక వచ్చిన 5విడతల్లో 3 విడతలు ఎగొట్టాడని పేర్కొన్నారు. మూడు పంటలకు 3సార్లు రైతు బంధు ఇవ్వాలన్నాడు ఇప్పటికే మూడు రైతు బంధులు ఎగ్గొట్టాడని చెప్పారు. రైతులకు బాకీపడ్డ 30 వేల కోట్లు ఎప్పుడు ఇస్తావో చెప్పాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

### కేంద్రానికి సరెండర్ అయ్యారా?

కేంద్రం కొనమన్న పంటే కొంటాం అని అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి సరెండర్ అయ్యారని ఎద్దేవా చేశారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు. తుంగభద్ర నది మీద శ్రీశైలంకు నీళ్లు రాకుండా 65 టీఎంసీలతో ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలు డ్యాములు కడుతుంటే మన పాలమూరు రంగారెడ్డి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ఇంటెర్లింకింగ్ అఫ్ రివర్స్, ఆల్మట్టి ఎత్తు, అక్రమ ప్రాజెక్టులు తుంగభద్ర, కృష్ణపై కడుతున్న ప్రాజెక్ట్ లపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా నోరు మూసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. సంగారెడ్డి పాశంమైలారం సిగాచి ఘటనలో 54 మంది చనిపోతే మనిషికి రూ.కోటి చొప్పున ఇస్తామన్న పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.

స్వరాష్ట్ర సాధన కోసం నాడు రేవంత్‌రెడ్డిని రాజీనామా చేయమంటే జిరాక్స్ కాగితం ఇచ్చి పారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరులో 14 సీట్లకు 14 సీట్లను గెలిచి తీరుతాం. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు డా సీ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వరరెడ్డి, అంజయ్య యాదవ్, నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాళ్య నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, రజినీ సాయిచంద్ పాల్గొన్నారు.

# ఢిల్లీ దర్బార్‌కు ఆర్ఆర్ ట్యాక్స్!

## తెలంగాణను ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్

### బీజేపీ జాతీయ అధ్యక్షుడు నబిన్



ఘట్‌కేసర్, జూన్ 30 : ఢిల్లీ దర్బార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు తెలంగాణను ఏటీఎంగా మార్చారని, రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తూ ఢిల్లీకి పంపుతున్నారని బీజేపీ జాతీయ అధ్య క్షుడు నితిన్ నబిన్ ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఐ ఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయని చెప్పారు. బీజేపీ కేవలం అధికారమే పరమావధిగా పనిచేసే పార్టీ కాదని, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయేనని అన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని, కొత్త ఓటర్ల నమోదును విస్తృతం చేయాలని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి కీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ పరిధిలోని అవుషాపూర్‌లో మంగళవారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో నితిన్ నబిన్ మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నో వాగ్దానాలు చేసి, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడుతోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు ప్రజల సంక్షేమాన్ని ఎలా కాపాడగలరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని అంతా ఒకే కుటుంబం కోసం వాడుకుందని విమర్శించారు. ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 66 హామీలు, డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ బాహుబలి రేంజ్ లో బిల్డప్ ఇచ్చిందని కానీ అధికారంలోకి వచ్చాక పరిపాలనలో పూర్తిగా రంగు వెలిసిపోయి బ్లాక్ అండ్ వైట్ గా మారిందన్నారు. హామీల అమలులో ఘోరంగా విఫలమై అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ వైఫల్యాలు, అవినీతి, నయవంచనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ అవినీతి, నేరాల తరహా పాలన సాగిస్తున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయని, బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉన్నదని నితిన్ నబీన్ మండిపడ్డారు. బీజేపీ కేవలం అధికారమే పరమావధిగా పనిచేసే పార్టీ కాదని, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలిచే ఏకైక నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని, కొత్త ఓటర్ల నమోదును విస్తృతం చేయాలని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

### అవినీతి పాలన: రాంచందర్‌రావు

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ అవినీతి, కుటుంబ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేవలం కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే పనిచేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 'హైడ్రా' పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చివేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. రెక్కల కష్టంతో, బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకుని కట్టుకున్న ఇళ్లను కోల్పోయిన పేదల ఉసురు ప్రభుత్వానికి తగులు తుందన్నారు. సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, తెలంగాణ ఇన్‌చార్జి అభయ్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయం, వ్యవసాయం, 12 ఏండ్ల మోదీ విజయోత్సవాలపై తీర్మానాలు మేడ్చల్, జూన్ 30 (విజయక్రాంతి): రాష్ట్రంలో స్థానిక సంస్థలు, నాలుగు కార్పొరేషన్ల ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. మంగళవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా మున్సిపల్, స్థానిక సంస్థలతో పాటు పార్టీ సంస్థాగతంగా బలోపేతంపై చర్చించి, పలు తీర్మానాలు చేశారు. 12 ఏండ్ల మోదీ విజయోత్సవాల నిర్వహణపై తీర్మానం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు సొంత ఏటీఎంలా వాడుకున్నదని, అవినీతికి అడ్డగా మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులో జరిగిన అవినీతి పక్కనబెట్టి నాణ్యత ప్రమాణాల మీదనే సీబీఐ విచారణ కోరిందని, బీఆర్ఎస్ పెద్దలతో కాంగ్రెస్ నాయకులు లోపా యికారి ఒప్పందానికి ఇదే నిదర్శనమని పేర్కొంటూ తీర్మానం చేశారు. దీనిపై బీజేపీ నేతలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 500 రూపాయలు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి న తర్వాత ఈ హామీని నీరుగార్చిందని, ఏడు రకాల కే భువనస్పరిమితం చేసి రైతులను మోసం చేసిన తీరుపై చర్చించాలని తీర్మానించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంపైనా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తర్మానించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ అవకతవకలు జరిగాయన్న విషయంపై, మూసి లూటీ, హైడ్రా అరాచకంపై చర్చించాలన్నారు.



# "సుదీర్ఘ సేవలకు ముగింపు..

● హిందీ పండిత్ తీగల సత్యనారాయణకు ఘన వీడ్కోలు.

**(పాష సయ్యద్ , ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 30**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాస్త్రాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్‌గా సేవలందించిన తీగల సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళ వారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ, తీగల సత్యనారాయణ తన సుదీర్ఘ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల్లో విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,సహచర ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి,ఎలా శ్రీనివాస్,మైలారం శ్రీనివాస్,బాల్య మిత్రులు ఎల్లాల ఆనంద రెడ్డి, తాహేర్ పాషా,మోటురీ మల్లేశం,దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్,లాయక్ పాషా ,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యారంగంలో చెరగని ముద్ర వేసిన సువర్ణ వినాయక్‌కు ఘన వీడ్కోలు

**మంథని, జూన్-30 (ప్రజాతీర్పు)**

మంథని మండలం నాగేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించిన సువర్ణ వినాయక్ మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నాగేపల్లి గ్రామంలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ ఆరెంద ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ... సువర్ణ వినాయక్ నిబద్ధత, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన అంకితభావం ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శప్రాయమని, ఆయన అందించిన సేవలు విద్యారంగంలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేసినా ఆయన అందించిన జ్ఞానం, విలువలు, విద్యార్థులపై చూపిన ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుందని, సువర్ణ వినాయక్ వంటి ఉపాధ్యాయులు విద్యాశాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ... నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగానికి అందించిన సేవలు అభినందనీయమని, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి, విద్యార్థులకు తన అనుభవాన్ని పంచుకుంటూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సువర్ణ వినాయక్, మాధవి దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. సురేష్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కర్రు సురేష్, వోడ్నాల సహేందర్, బి. కిషోర్, ఎం. రాజశేఖర్, ఈర్ల రమేష్, మద్ది రాము, ఉమాపతి, ఎర్రం రమేష్, సి.హెచ్. పోచయ్య, జి. భరత్ రెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లన్నతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని సువర్ణ వినాయక్ దంపతులను అభినందించారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

● జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 30**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్, ఎరువుల సరఫరా తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వ్యవసాయ శాఖ ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సీజన్లో 19,513 రైతులు 60,254 సంచుల యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నారని, తమ సమీపంలోని షాప్ ల ద్వారా 50,283 సంచులు తీసుకువెళ్లారని వెల్లడించారు. ఇంకా 9,830 సంచులు తీసుకువెళ్లాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఇంకా 12,292 సంచులు నిలువలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలోని 20 రైతు వేదికలు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువుల నిలువలు ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులకు సహాయం చేసేందుకు అన్ని చోట్ల సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఫెర్టిలైజర్ యాప్ అప్డేట్ చేసుకోవాలని, యూరియా నిలువలు దానిలో చూపించకపోతే ఆందోళనకు గురికాకుండా దానిని రిఫ్రెష్ చేయాలని సూచించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సీజన్ కు సరిపడా ఎరువుల నిల్వలను జిల్లాలోనే సిద్ధంగా ఉంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా పోలీసులు వ్యవసాయ అధికారులు చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫీజ్ బకాయులు వెంటనే చెల్లించాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం...

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 30.**



తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై 9 నెలలు గడుస్తున్నా 18 లక్షల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్లు గత 5 సంవత్సరాల నుండి చెల్లించకుండా పెండింగ్లో ఉండడం వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు బి సి విద్యార్థి సంఘాల జె ఏ సి ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయడంలో ఆలస్యం జరుగుట వలన వారి తల్లిదండ్రులు నానా అవస్థలకు గురి అవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వము పేద విద్యార్థులకు చెల్లించవల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక పోవడం వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళలేక పోవుచున్నారు. కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యకు దూరమయ్యే ప్రమాదము ఉంది. కావున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. 18లక్షల 50వేల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ రాక, వారి భవిష్యత్తు అంధకారంలో ఉంది. గత 5 సంవత్సరాల నుండి విద్యార్థులకు చెల్లించవల్సిన 8500 వేల కోట్లను చెల్లించకపోవడం చాలా దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బిసిలకు అన్ని విధాల ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న వైఖరి చాలా దారుణంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వము కూడా ఈ మాదిరిగా వ్యవహరించలేదు. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళాలంటే నానా ఇబ్బందులకు గురి కావల్సివస్తుంది. వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారినాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతున్నారు. కావున వెంటనే ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. గత 22 సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఫీజు రియంబర్స్మెంట్ విధానాన్ని అలాగే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాము.ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి బిసి సంక్షేమ సంఘం. ఆరె శంకర్ రాష్ట్ర బిసి నాయకులు బిసి సంక్షేమ సంఘం వెన్న మహేష్ బిసి జిల్లా నాయకులు బిసి సంక్షేమ మానాల కిషన్ అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బిసి జిల్లా జెఏసి దూడ తిరుపతి నాయకులు ఎస్సీ, ఎస్టీ, బిసి జిల్లా జెఏసి బిందెల మల్లయ్య జగిత్యాల మండల అధ్యక్షులు బిసి సంక్షేమ హృషీకేష్ రాష్ట్ర యూత్ కో-ఆర్డినేటర్ బిసి సంక్షేమ సంఘం.



# స్కౌట్ సేవలు మరింత విస్తృత పర్చండి

నవీన్ నికోలస్ ఐ ఎ ఎస్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 30.**

తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల నిస్వార్థ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్ రాష్ట్ర కార్యదర్శి , కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ ఐ ఎ ఎస్ తెలిపారు.ప్రతి జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థను విస్తరించాలని, జిల్లా కార్యాలయ ఏర్పాటుకి అధికారుల సహాయం తీసుకోవాలి అని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించటానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర లోక్ భవన్ లోని సంస్కృతి ఆడిటోరియం లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో జగిత్యాల జిల్లా జాయింట్ సెక్రటరీ వుజగిరి జమున రాణి జిల్లా తరుపున పాల్గొన్నారు.. ఈ సమావేశంలో 2026-27 సంవత్సరానికి గాను నిర్వహించవలసిన స్కౌట్ క్యాంపు ల గురించి చర్చించడం జరిగింది. జగిత్యాల్ జిల్లాలో బేసిక్ స్కౌట్ మాస్టర్ మరియు గైడ్ కెప్టెన్ క్యాంపులను నిర్వహించాలని, విద్యార్థులకి పెట్రోల్ లీడర్ ట్రైనింగ్ క్యాంపులను నిర్వహించాలని, రాష్ట్ర కొత్త కార్యవర్గ కమిటీ ఏర్పాటులో జగిత్యాల జిల్లా మాస్టర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జగిత్యాల జిల్లా తరుపున రాష్ట్ర కార్యదర్శి, పాఠశాల విద్య కమిషనర్ నవీన్ నికోలస్ ఐ ఏ ఎస్ కు వినతి పత్రాన్ని అందించారు.

# ఎమ్మార్పీఎస్ పట్టణ గౌరవ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న గద్దల ధర్మేందర్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 30**



గద్దల ధర్మేందర్ తండ్రి వెంకటి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, గౌరవ మందకృష్ణ మాదిగ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, మాదిగ సమాజ హక్కుల సాధన కోసం మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు రామగిరి మహేష్ పత్రాన్ని అందజేశారు.

# ఆలోచన లేని జీవితం... శూన్యంలో ప్రయాణం!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

ఆలోచించే శక్తే మనిషిని మనీషిగా మారుస్తుంది. కానీ విచారకరమైన విషయమేమిటంటే, ఆ అమూల్యమైన సంపదను చాలామంది అస్సలు వినియోగించుకోకుండానే జీవితమంతా గడిపేస్తున్నారు. ప్రతిరోజూ తెల్లవారి లేచి, యాంత్రికంగా అదే పనులు చేసి, అవే మాటలు మాట్లాడుతూ, పాత భావాలతోనే నిద్రపోయే మనిషి నిజంగా జీవిస్తున్నాడా? లేక కేవలం జీవించే నాటకం ఆడుతున్నాడా? ఈ ప్రశ్న ఒక్కసారి మనలను మనం అడుగుకుంటే ఆ జవాబు మనల్ని లోతుగా వణికిస్తుంది, హెచ్చరిస్తుంది.గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ వేల సంవత్సరాల క్రితమే ఒక అద్భుతమైన మాట చెప్పాడు.పరీక్షించబడని జీవితం జీవించడానికి యోగ్యమైనది కాదు. ఆ మాటలు నేటి ఆధునిక కాలానికి కూడా అక్షరాలా వర్తిస్తాయి. మన జీవితాన్ని మనమే నిశితంగా పరిశీలించుకోవడం, మన చర్యలను మనమే ప్రశ్నించుకోవడం, మన లక్ష్యాలను ఇతరుల ప్రభావం లేకుండా మనమే నిర్ణయించుకోవడం ఇదే నిజమైన చేతన గల జీవనం. ఇది చేయని వాడు కేవలం శరీరంతో జీవిస్తున్నాడే తప్ప, చేతన లేని ఒక యంత్రంలా మాత్రమే మిగిలిపోతాడు. నేటి ఆధునిక సమాజంలో ఒక భయంకరమైన, నిశ్శబ్ద ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నది మనుషులు స్వతంత్రంగా ఆలోచించడం పూర్తిగా మర్చిపోతున్నారు. సోషల్ మీడియా రీల్స్, వినోద కార్యక్రమాలు, ఇంటర్నెట్ నుండి నిరంతరం వస్తున్న అవిరామ సమాచార ప్రవాహం ఇవన్నీ కలిసి మనిషి మెదడును పూర్తిగా ఆక్రమించుకున్నాయి. లోపలికి చూసుకునే తీరిక, ప్రశాంతత లేకుండా, బయట నుండి వచ్చే అనవసర సమాచారానికి అందరం బానిసలుగా మారిపోయాం.ఒక సాధారణ మనిషి దినచర్యను గమనిస్తే పొద్దున్నే లేచిన వెంటనే ఫోన్ నోటిఫికేషన్లు చూడడం, అల్గోరిథం చూపించిన విషయాలను చదవడం, ఎవరో నిర్దేశించినట్లు పని చేయడం, సాయంత్రం అలసిపోయి మళ్ళీ టీవీ లేదా ఓటీటీ స్క్రీన్ల ముందు కూలబడటం, రాత్రి నిద్రకు వెళ్ళడం. ఇది ఒక వృత్తాకారంలో రోజువారీ విసుగు పుట్టించే చక్రంలా తిరుగుతూనే ఉంటుంది. నేనెందుకు ఇక్కడున్నాను? నా జీవిత పరమార్థం ఏమిటి? నేను నిజంగా సంతోషంగా ఉన్నానా? నాకు అసలు అవసరమైనది ఏమిటి? ఇటువంటి ప్రాథమికమైన ప్రశ్నలు అడుక్కోవడానికి మనకు ఒక్క నిమిషం కూడా సమయం లేదు.ఇది కేవలం ఒక వ్యక్తి కథ కాదు, నేడు కోట్లాది మంది జీవితాల్లో ఇదే కృత్రిమ నమూనా కనిపిస్తున్నది. ఆలోచన లేకుండా జీవించే వాడు తన జీవిత నియంత్రణను తన చేతుల్లో ఉంచుకోలేడు. అది ఇతరుల చేతుల్లో, సమాజపు పాతకాలపు నిర్ణయాల్లో, పరిస్థితుల ప్రవాహంలో కొట్టుకుపోయే ఒక చిన్న ఆకులా మారిపోతుంది. ఆలోచించడం అంటే కేవలం ఏదో ఒక మేధోపరమైన కసరత్తు లేదా పరీక్షలు పాస్ అవ్వడం మాత్రమే కాదు. అది ఒక ఉన్నతమైన జీవన విధానం. ప్రతి అనుభవాన్ని లోతుగా అర్థం చేసుకోవడం, ప్రతి చిన్న నిర్ణయాన్ని సావధానంగా, విచక్షణతో తీసుకోవడం, ప్రతి విఫల పరిస్థితి నుండి సరికొత్త పాఠాలు నేర్చుకోవడం ఇవే నిజమైన ఆలోచనకు ఉండే ముఖ్య లక్షణాలు. ఈ అలవాటు ఉన్న వ్యక్తి జీవితం క్రమంగా గందరగోళం నుండి విముక్తమై అర్థవంతంగా మారుతుంది. మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, స్వామి వివేకానంద వీరందరి జీవితాల్లో ఒక గొప్ప ఉమ్మడి లక్షణం ఉంది. వారు సమాజం చెప్పింది గుడ్డిగా నమ్మలేదు, లోతుగా ఆలోచించేవారు. ప్రతి సామాజిక సమస్యను, ప్రతి అవకాశాన్ని, ప్రతి క్లిష్ట పరిస్థితిని వారు నిశితంగా పరీక్షించేవారు. అందువల్లే వారు తమ కాలానికి మాత్రమే కాక, తరాలకు తరాలకూ వెలుగునిచ్చే మార్గదర్శకులయ్యారు. లోకంలో ప్రతి గొప్ప మార్పు ఆలోచన నుండే పుడుతుంది.అత్యంత ఆందోళన కలిగించే విషయమేమిటంటే, నేటి ఆధునిక విద్యా వ్యవస్థ కూడా పిల్లల్లో ఆలోచనను ఎంతమాత్రం ప్రోత్సహించడం లేదు. పిల్లలకు జవాబులు కంఠస్థం చేయమని ఒత్తిడి తెస్తున్నాం కానీ, కొత్త ప్రశ్నలు వేయమని నేర్పడం లేదు. పరీక్షల్లో మార్కులు సాధించడానికి సృజనాత్మక ఆలోచన కాదు, పుస్తకాల్లోని మాటలను అదే విధంగా పేజీలపై రాయగల యాంత్రిక నైపుణ్యం మాత్రమే కావాలి. దీనివల్ల యువతరం తమ సహజసిద్ధమైన సృజనాత్మకతను కోల్పోతున్నది. కుటుంబాల్లో కూడా ఇదే తరహా సమస్య వేళ్ళునుకుంది. అందరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలే చేస్తున్నారు కాబట్టి నువ్వూ అదే చేయి,నీ సొంత ప్రయోగాలు వద్దు, సమాజం ఏమనుకుంటుందో చూడు,పెద్దలు చెప్పినదానికి ఎదురు చెప్పకుండా వినాలి ఇటువంటి పాతకాలపు మాటలు పిల్లల స్వతంత్ర ఆలోచనను మొగ్గలోనే చంపేస్తున్నాయి. సొంత నిర్ణయాలు తీసుకోవడం పెద్ద తప్పుని, ప్రవాహానికి వ్యతిరేకంగా ఈదడం నేరమని నూరిపోయడం వల్ల సమాజంలో ఆలోచనా శక్తి మరణిస్తున్నది.రాజకీయ రంగంలో కూడా చూసినా ఇదే నిరాశాజనక చిత్రం కనిపిస్తుంది. ఓటర్లు తమ నాయకులను ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా, కేవలం అంధంగా, భావోద్వేగాలతో అనుసరిస్తున్నారు. సమాజం నిజమైన పురోగతి సాధించాలంటే ప్రశ్నించే, ఆలోచించే పౌరులు అత్యంత అవసరం. కానీ మనం కేవలం అనుసరించే గుంపులను తయారు చేస్తున్నాం. ఇది ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు.ఇప్పుడు అసలు ప్రశ్న ఏమిటంటే ఆలోచించే జీవితాన్ని ఎలా ప్రాక్టీస్ చేయాలి? ప్రతిరోజూ కొంత సమయాన్ని డిజిటల్ స్క్రీన్లకు దూరంగా, మౌనంగా గడపడం నేర్చుకోవాలి. ఇది ధ్యానం కావచ్చు, ప్రకృతిలో నడక కావచ్చు. ఈ మౌన క్షణాల్లోనే మనిషి తన అంతరంగంతో నిజమైన సంవాదం చేయగలుగుతాడు. మంచి పుస్తకాలు కేవలం సమాచారం ఇవ్వవు, అవి మనల్ని లోతుగా ఆలోచించేలా ప్రేరేపిస్తాయి. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ, గురజాడ, విశ్వనాథ సత్యనారాయణ వంటి మహాకవులు మనకు ఆ నూతన ఆలోచనా శక్తినిచ్చే సాహిత్యాన్ని విరివిగా అందించారు. వారిని చదవాలి. తప్పులు చేయడానికి అస్సలు భయపడకూడదు. అనుభవంలో నుండి నేర్చుకుని, ఆ నేర్పులను మళ్ళీ జీవితంలో అమలు చేయడమే నిజమైన ఆలోచనా ప్రక్రియ. పడిపోవడం, లేచి నిలబడటం, మళ్ళీ ప్రయత్నించడం ఇదే జ్ఞానానికి అసలైన మార్గం. వివిధ రంగాల వ్యక్తులతో, తమకు భిన్నమైన అభిప్రాయాలు గలవారితో మాట్లాడటం మన దృష్టికోణాన్ని విస్తరింపజేస్తుంది. ఒక రైతు, ఒక శాస్త్రవేత్త, ఒక సామాన్య కళాకారుడు వీరందరి ఆలోచనలు విలువైనవే.జీవితం అనేది ఒక అపురూపమైన అవకాశం. ఈ అవకాశాన్ని ఆలోచన లేకుండా, కేవలం ఒక జంతువులా ఆహార, నిద్రా మైథునాలతో వ్యర్థం చేసుకోవడం అన్నింటికంటే పెద్ద దురదృష్టం. ఆలోచన లేని జీవితం ఒక అందమైన పాత్రలో నిల్వ ఉన్న వేడుక లేని నీళ్ళలాంటిది బయట చూడటానికి పాత్ర బాగున్నా, అంతరంగంలో కేవలం శూన్యత మాత్రమే మిగులుతుంది.మన తెలుగు సంస్కృతి అనాదిగా జ్ఞానాన్ని, వివేకాన్ని పోషించింది. తెలుగు అనే పదానికే వెలుగు అని ఒక అందమైన అర్థం ఉందంటారు. ఆ వెలుగు మనలో నిరంతరం ప్రకాశించాలంటే ఆలోచన అనే జ్వాలను ఎన్నటికీ ఆరనీయకూడదు. మన పూర్వికులు చెప్పిన ఆత్మ విచారణ అంటే ఇదే స్వయంగా తనను తాను నిరంతరం పరీక్షించుకోవడం.ఈ రోజు, ఇప్పుడే మీ మనసులో దృఢంగా నిర్ణయించుకోండి నేను కేవలం బ్రతకడం లేదు, ఆలోచించే అద్భుతమైన జీవితాన్ని గడుపుతాను అని. మీ ప్రతి నిర్ణయాన్ని వివేకంతో ప్రశ్నించుకోండి. ఇతరుల అంచనాలకు, సమాజపు ఒత్తిళ్ళకు అనుగుణంగా కాకుండా, మీ స్వంత మానవీయ విలువలకు అనుగుణంగా బ్రతకడం నేర్చుకోండి. అప్పుడే మీ జీవితం నిజంగా పూర్ణమవుతుంది, సార్థకమవుతుంది.గుర్తుంచుకోండి ఆలోచించే వ్యక్తి తన జీవితానికి తానే సృజనాత్మక రచయిత. ఆలోచించని వ్యక్తి జీవితంలో కేవలం ఒక అనామక పాత్రధారి మాత్రమే. మీరు మీ జీవిత కథకు రచయిత కావాలా? లేక కేవలం ఇతరులు రాసిన కథలో పాత్రధారిగా మిగిలిపోవాలా? ఆ నిర్ణయం పూర్తిగా మీదే ఇప్పుడే, ఈ క్షణమే వివేకంతో తీసుకోండి!.

# విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న సర్కార్
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ఎల్లారెడ్డిపేట, జూన్ 30 (ప్రజా తీర్పు ప్రతి నిధి)**

విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందించి.. అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి.. వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు. ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

## పాఠశాల అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్తా..

పాఠశాల పూర్వ విద్యార్థి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. పాఠశాల ఎంతో మందికి ధైర్యం ఇచ్చిందని, ఈ బడిలో సీటు రావడం చాలా కష్టంగా ఉండేదని గుర్తు చేశారు .తల్లితండ్రులకు కూడా నమ్మకం ఉందని తెలిపారు. అపుడు తమకు ఎంతో మంది ఉపాధ్యాయుల మార్గదర్శనం, సూచనలతో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు. వివిధ దేశాలు, ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. అందరూ సమానమేనని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా శాఖ ను తన వద్ద పెట్టుకొని దేశంలో మోడల్ గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. బొప్పాపూర్ స్కూల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థి గా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.



# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

- నాణ్యత ప్రమాణాలతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.
- చైర్ పర్సన్, కమిషనర్లకు కౌన్సిలర్ లావణ్య వినతి.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 30:**

వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో దోమలు, ఈగల నివారణ చర్యలు, పారిశుద్ధ్య పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంగళవారం జగిత్యాల పురపాలక సంఘం 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ సత్యప్రణవ్ లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజలకు వ్యాధులు రాకుండా కొత్తనీరు సరఫరా చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు. దోమల నివారణకు, మురికి కాలువల శుభ్రానికి గత కౌన్సిల్‌లో రూ.25 లక్షలు, పారిశుద్ధ్య కార్మికులకు ఆప్రాన్లు, బూట్లు వంటి రక్షణ పరికరాలకు రూ.9 లక్షలు బడ్జెట్ కేటాయించారని గుర్తుచేశారు. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఖర్చు చేయాలని కోరారు. వర్షాకాలంలో రోడ్లు, గుంతల్లో నీరు నిలవకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, హోటళ్లు, టిఫిన్ సెంటర్ల వద్ద ఈగలు, దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ఇళ్ల వద్ద, స్టేబుల్స్ వద్ద కొబ్బరి చిప్పలు, గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంచవద్దని, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీటి పైపులు పగిలితే వెంటనే మరమ్మతులు చేసి సురక్షిత మంచినీరు అందించాలని కోరారు.



# బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బచ్చు శివకుమార్

ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు.

**జమ్మికుంట జూన్ 30 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివకుమార్ ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బచ్చు శివకుమార్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించిందని నాయకులు పేర్కొన్నారు.బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, హిందూ దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగపడుతుందని, జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన బచ్చు శివకుమార్, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, బచ్చు శివకుమార్ నియామకం జమ్మికుంట పట్టణానికే గర్వకారణమని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా ధార్మిక, సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్‌కుమార్, సంపెల్లి సంపత్‌రావు, పొనగంటి రవికుమార్, కొండ్ల నగేష్ , కడెం సతీష్ ,యాంసాని సమ్మయ్య, సిరియాల విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల బీజేపీ పట్టణ ఐటీ సెల్ అధ్యక్షునిగా రాగంశెట్టి సాయి కృష్ణ నియామకం

**కోరుట్ల జూన్ 30 (ప్రజాతీర్పు)**



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ఐటీ సెల్ అధ్యక్షునిగా రాగంశెట్టి సాయి కృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర పార్టీ నాయకత్వం, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. అనుప్ రావు, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ సంయుక్తంగా రాగంశెట్టి సాయి కృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాగంశెట్టి సాయి కృష్ణ మాట్లాడుతూ తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ సెల్ అధ్యక్షునిగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాగంశెట్టి సాయి కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాద వశాత్తు భవనం పైనుంచి కింద పడి సెంట్రింగ్ కూలి మృతి

- పెద్దపల్లి జిల్లా గొల్లపల్లి కి చెందిన వ్యక్తి కుమ్మరి రాము గా గుర్తింపు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 30**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 15 అవార్డు టేకులబస్తిలో సోమవారం రాత్రి ఓ ఇంటి స్లాబ్ పైనుంచి ప్రమాదవశాత్తుకింద పడి సెంట్రింగ్ కూలి మృతి చెందాడు. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాము(43) సెంట్రింగ్ కూలీగా పనిచేస్తున్నాడు.ఈ ఘటన తో మృతుని భార్య రోదనలు మిన్నంటాయి.గత నాలుగు రోజుల క్రితం బెల్లంపల్లి పట్టణం లోని రాము తన భార్య తో కలిసి అత్తగా రింటికీ వచ్చాడు. ఇతని పెద్దబావ మరిది మల్లెంపల్లి శంకర్ ఇందిరమ్మ ఇల్లు కు సోమవారం స్లాబ్ పోశాడు. భోజనాల అనంతరం బావమరిది పాత ఇంట్లో నిద్రించిన రాము ఉక్కపోస్తుందని పేర్కొంటూ ఇదేరోజు అర్ధ రాత్రి కొత్త ఇల్లు స్లాబ్ పై పడుకోవడాని కి వెళ్ళాడు. మూత్ర విసర్జనకు నిద్రలేచి ప్రమాద వశాత్తు స్లాబ్ పైనుంచి కిందపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని వన్ టౌన్ సీ ఐ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏ ఎస్సై కుప్పిరాల వేణుగోపాల్ పరిశీలించాడు.ఈ మేరకు మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.మృతుని భార్య మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భార్య కు అప్పగించగా రాము స్వగ్రామం పెద్దపల్లి జిల్లా గొల్లపల్లి కి కుటుంబీకులు తీసుకువెళ్లారు.





# లేబర్ వెల్ఫేర్ బోర్డులు లో ప్రవేట్.శక్తులు కార్డుదారులకు 5000 పింఛన్ ఇవ్వాలి

నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా

**నర్సంపేట, జూన్ 30 (ప్రజా తీర్పు ప్రతినిధి:)**

నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందర వివిధ సంఘాల సిఐటియు బహుజన్ కార్మిక సంఘం మొదలగు సంఘాలు ధర్నా. బుర్రి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లేబర్ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ శక్తుల అప్పగించింది. కార్మికులు కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాల వల్ల ఏర్పడ్డ లేబర్ వెల్ఫేర్ బోర్డు ను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేట్ శక్తులకు అప్పగించారు దీనివల్ల వారు ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారు 1రెన్యూవల్ అప్డేట్ను చేయడం లేదు 2పెండింగ్ ఫైలు ఎన్నో రోజులుగా మూలకు పెట్టారులబ్ధిదారులు గోస పడుతున్నారు 3 హెల్త్ సెంటర్లను పెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగ పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ 4 బాధిత కార్మికులు ఆఫీసులో చుట్టూ తిరిగి తిరిగి ఎన్నో పైసలు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది 5 హరత కలిగిన కార్మికుని లేబర్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొలగించడం జరిగింది. వెంటనే పూర్తిద్వించరించాలి. ఒక్క ఎల్వో దగ్గర సుమారు 3000 6 హరత కలిగిన అన్ని కరెక్ట్ గా ఉన్నా కూడా డెత్ క్లైమ్ లు కావాలని రిజెక్ట్ చేశారువెంటనేపరిష్కరించాలి పెండింగ్ ఫైలు అలాగే ఉన్నాయి లబ్ధిదారులు గోసపడుతున్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికులను అవసరమయ్యే పద్ధతిని నిర్వహిస్తూ ప్రైవేటీకరణను తొలగిస్తూ రెన్వల్ అప్డేట్ను వెంటనే చేయాలని బహుజన రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తుంది. జై భీమ్ జై తెలంగాణ జై భారత్.



# గీతాంజలి పాఠశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహణ

**నర్సంపేట జూన్ 30 (ప్రజా తీర్పు)**

వర్షాకాలం రాకతో రైతుల్లో ఆనందం నిండినట్లే నూతన విద్యా సంవత్సరం ఆరంభం కాగానే విద్యార్థుల్లో దాగిన ప్రతిభను కనబరిచే అవకాశం లభించింది అని ఎంతో ఆనందపడతారు కానీ విత్తు మొలవడానికి ఎలా సారవంతమైన నేల అవసరమో ఉత్తమ ప్రతిభను కనబరచడానికి,మెరుగుపరుచుకోవడానికి ఒక నిర్దిష్టమైన పాఠశాల అవసరం.అలాంటి ఉత్తమ విద్యాసంస్థల కోసం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అన్వేషిస్తూ ఉంటారు అలాంటి నూతన ఉత్తేజం కలిగిన విద్యార్థులకు ఆనవాలుగా మారిన గీతాంజలి విద్యా సంస్థ ఈ విద్యా సంవత్సరం 2026 27ను వారి సంకల్ప బలంగా మార్చుకున్న విద్యార్థులకు నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఆహ్లాదర వాతకరణాన్ని కల్పించడం కోసం గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.రంగు రంగుల వేదిక పైన విద్యార్థులు రంగురంగుల వస్త్రాలతో పరిచయ కార్యక్రమంలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులను ఉద్దేశిస్తూ ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగే విద్యార్థి జీవితంలో ఒక ఉన్నతమైన స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు తల్లిదండ్రుల ఆనందానికి కూడా కారణమవుతారని అలాంటి వారిలో మీరు ఒకరు కావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ మాట్లాడుతూ ఏదైనా పని మొదలుపెట్టే ముందు దైవ ప్రార్థన చేయడం ఉత్తమమైన పని అని అందుకే ప్రతిరోజు ఉదయం పాఠశాలలో ప్రార్థన సమయం కేటాయిస్తారని దాని వలన విలువలతో కూడిన విద్యా క్రమశిక్షణ అలవడతాయని అలాంటి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా సమాజంలో ఒక గొప్ప స్థాయిలో బ్రతుకుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా ఉత్తేజంగా సాగాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని నృత్య ప్రదర్శన చేసే విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించారు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులు గీతాంజలి పాఠశాలలు నిర్వహించిన ఏ కార్యక్రమమైన కన్నుల పండుగల సాగుతుందని వ్యాఖ్యానించారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు

# కనీస పెన్షన్ 10 వేల వరకు పెంచాలి

- పార్లమెంటులో గలం విప్పిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 30**



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి ఆత్మీయ సన్మానం చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి సింగరేణి వ్యాప్తంగా కోలిండియా వ్యాప్తంగా పదవి విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని గత కొన్ని మాసాల క్రితం వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగినది ముఖ్యంగా అతి తక్కువ పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగుల జీవన విధానం అతి దుర్భరంగా ఉన్నదని విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంచే విధంగా కోల్ ఇండియా యజమాన్యం మరియు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసిన మేరకు సింగరేణి, కోల్ ఇండియా వ్యాప్తంగా అతి తక్కువ పెన్షన్ పొందుతున్న కోల్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 10 వేల రూపాయల వరకు పెంచాలని పార్లమెంటులో గళం విప్పి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పక్షాన ఈరోజు కలిసి విశ్రాంత ఉద్యోగుల కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదల కోసం పోరాడుతున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేసారు. గతంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి కృషి ఫలితంగానే సింగరేణి,కోల్ ఇండియా వ్యాప్తంగా బొగ్గు పెన్షన్ దారులకు మూడవ బెనిఫిట్ గా కోల్ మైన్స్ పెన్షన్ అవుతున్నదని మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి స్ఫూర్తితో బొగ్గు పెన్షన్ దారులకు పెన్షన్ పెంపుదల కోసం పార్లమెంట్ లో పోరాడుతున్నందుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారికి సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల పక్షాన మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసినారు.గత 25 సంవత్సరాల నుండి అతి తక్కువ పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని ఏ ఒక్క ఎంపీ గాని పార్లమెంట్ లో మాట్లాడిన దాఖలాలు లేవని కానీ డేర్ అండ్ డాష్ యువ కిషోర్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ పెన్షన్ పెంపుదల కోసం పోరాడుతున్న ఏకైక కార్మిక బంధు అని ఐదున్నర లక్షల కోల్ పెన్షన్ దారులు కొనియాడుతున్నారు.మరియు ాదీ× బ్యాంకు మాదిరిగానే యూనియన్ బ్యాంక్ మరియు ఇతర బ్యాంకులలో కూడా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ గారిని కోరడం జరిగినది. అదేవిధంగా వైద్య సౌకర్యాల కోసం (హెల్త్ కార్డ్) పై 8 లక్షలకు బదులు 25 లక్షల వరకు పెంచే విధంగా, పెరిగిన గ్రాట్యూటీ సీలింగ్ 20 లక్షలు 2016 నుండి చెల్లించే విధంగా కోల్ ఇండియా యజమాన్యంతో సింగరేణి కంపెనీ తో చర్చించి కృషి చేయాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.సింగరేణి విశ్రాంత ఉద్యోగలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి,కనీస పెన్షన్ 10,000 పెంచే వరకు నేను పోరాడుతానని హామీ ఇవ్వడం జరిగినది.1989 సంవత్సరంలో చేసుకున్న కోల్డ్ మైన్స్ పెన్షన్ విధానాన్ని రివ్యూ చేసి కరువు భత్యంతో కూడిన 50 శాతం కోల్ మైన్స్ పెన్షన్ చెల్లించే విధంగా కృషి చేయాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారిని విజ్ఞప్తి చేసారు.



## ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 30 (ప్రజా తీర్పు)**

కాంగ్రెస్ పార్టీ నాయకుల మట్టి దందాకు బలి అయినా యువకునికి కుటుంబానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన .....అప్పలరావుపేట చెరువు కట్టపైన మట్టి టిప్పర్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన యువకుని కి ఇద్దరు కూతుర్లు ఉండగా వారి ఇద్దరికీ 2.5లక్షలు చొప్పున బ్యాంకులో జమ చేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటారని భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన మాజీ శాసనసభ్యులు పెద్ద సుదర్శన్ రెడ్డి.





## ఘనంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు


- మోత్కులగూడెం పాఠశాలలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్
- ఏడాది పూర్తి చేసుకున్న పీఎస్కే ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**జమ్మికుంట, జూన్ 30 ప్రజాతీర్పు (రిపోర్టర్ వంశీకృష్ణ)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. సంపత్ జన్మదినాన్ని పురస్కరించుకొని మోత్కులగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మొక్కలు నాటి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... పొనగంటి సంపత్ జన్మదినం సందర్భంగా గత ఏడాది ప్రారంభించిన పీఎస్కే ఫౌండేషన్ నేటితో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కాలంలో ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆకలి తీరుస్తూ నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. పేదల కడుపు నింపుతున్న పీఎస్కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ జన్మదిన వేడుకలు ఫౌండేషన్ వార్షికోత్సవ కార్యక్రమంలో పీఎస్కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు, పట్టణ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంపత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ వర్కింగ్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కాంబ్లే సూర్యకాంత్ నియామకం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 30**



నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ ని డీజే ఎఫ్ (డబ్ల్యూ) జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యదర్శి గా నియామక మైన సందర్భంలో సూర్యకాంత్ మాట్లాడుతూ డీజే ఎఫ్ డబ్ల్యూ జర్నలిస్ట్ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు అరుణ్ కుమార్ గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ గారు నాపై విశ్వాసంతో నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన సందర్భంగా నా యొక్క మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నాపై రాష్ట్రంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వర్కింగ్ యొక్క పదవీ బాధ్యతలు సంఘాన్ని బలోపేతం మరియు జర్నలిస్టుల అభివృద్ధి చెందడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంలో నిర్మల్ జిల్లా. డి జె ఎఫ్ డబ్ల్యూ వర్కింగ్ యూనియన్ సంఘం నాయకులు అరుగుల పోశెట్టి మారాజు గంగాధర్ పాతర్ల రాజు తాడిచెట్ల మధు అభినందించారు.



## జల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.డబ్ల్యు.యస్. ఏ ఈ శ్రీకాంత్

**కురవి జూన్ 30 (ప్రజా తీర్పు ):**

మండలంలోని ఉమ్మడి మోదుగుల గూడెం గ్రామంలో ఉన్న జుజ్జుర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆధ్వర్యంలో జరిగిన జల మహోత్సవ కార్యక్రమం ప్రారంబించి నీటి ఎద్దడి లేకుండా ఎలా ఉపయోగించాలని మిషన్ భగీరథ నీటి టెస్టింగ్ ఆఫీసర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భానోత్ శీరీష - మధు,ఉప సర్పంచ్ ధారావత్ శరత్ కుమార్,ఏ ఈ శ్రీకాంత్, మిషన్ భగీరథ నీటి టెస్టింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, టిపిసిసి డాక్టర్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.వీరన్న నాయక్, జుజ్జుర్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర బాబు,ఉపాధ్యాయులు రజిత,వార్డు సభ్యులు భానోతు సురేష్,భానోత్ రవి,తిర్పా నాయక్,వీరన్న, అంగన్వాడీ హెల్పర్,శివలాల్, శ్రీరాం,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతకు అండగా షీ టీమ్

- మహిళలు,బాలికలు వేధింపులను సహించొద్దు
- సరైన నిర్ణయాల కోసం అవసరమైనప్పుడు ధైర్యంగా నో" చెప్పడం నేర్చుకోవాలి
- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 30**





రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ లోని మంచిర్యాల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ మంచిర్యాల ఏసీపీ, ఆర్.ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినుల భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని పరిరక్షించడమే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడాల్సిన అవసరం లేదని, కేసు నమోదు చేస్తే భవిష్యత్తు దెబ్బతింటుందనే అపోహలను విడిచిపెట్టాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా షీ టీమ్ దృష్టికి తీసుకురావాలని కోరారు.షీ టీమ్‌కు ఫిర్యాదు అందిన వెంటనే సభ్యులు బాధితురాలిని గోప్యంగా సంప్రదించి సమస్యను తెలుసుకుని, అవసరమైన విచారణ నిర్వహించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.సామాజిక మాధ్యమాలు,ఫోన్ కాల్స్,సందేశాలు లేదా ప్రత్యక్షంగా ఎలాంటి వేధింపులు ఎదురైనా వాటిని సహించకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు.పోనీలే అనే భావనతో వేధింపులను భరిస్తే అవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా ఉండవద్దని విద్యార్థినులకు సూచించారు. విద్యాసంస్థలు, వసతి గృహాలు,నివాస ప్రాంతాలు,ఉద్యోగ ప్రదేశాలు లేదా ప్రయాణ సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ సహాయం తీసుకోవాలని, మహిళల భద్రత కోసం షీ టీమ్ 24 గంటలూ పనిచేసే ప్రత్యేక పోలీసు విభాగమని తెలిపారు.ప్రతి విద్యార్థిని తన సమస్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా షీ టీమ్‌తో వెంటనే పంచుకోవాలని, సమస్యలను దాచిపెట్టకుండా ధైర్యంగా ముందుకు వస్తే పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు.విద్యార్థులు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అవసరమైనప్పుడు ధైర్యంగా నో చెప్పడం నేర్చుకోవాలని డీసీపీ సూచించారు.ప్రతి విషయానికీ ఎస్, చెప్పడం కంటే, తమకు ఇష్టం లేని, భవిష్యత్తుకు హాని కలిగించే విషయాలను ధైర్యంగా తిరస్కరించే వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.పిల్లలకు చిన్నప్పటి నుంచే"నో" చెప్పే ధైర్యాన్ని పెంపొందించాలని, జీవితంలో అనేక సమస్యలకు మూల కారణం ఇష్టం లేకపోయినా తిరస్కరించలేకపోవడమేనని వివరించారు.ఇతరులను చూసి చదువులు లేదా వృత్తులను ఎంచుకోవడం కంటే, తమ ఆసక్తులు, ప్రతిభ,సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని,ఆ ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని,తెలిపారు. భవిష్యత్తులో, చదువు, ఉద్యోగం, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, ప్రలోభాల మధ్య సరైన నిర్ణయాలు తీసుకునేందుకు విశ్లేషణాత్మక ఆలోచనతో పాటు అవసరమైనప్పుడు "నో" చెప్పగల ధైర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమస్యలను చూసి భయపడకుండా, ముందుగా వాటిని సరిగా అర్థం చేసుకుని,వాటి మూల కారణాన్ని గుర్తిస్తే పరిష్కారం సులభంగా దొరుకుతుందని తెలిపారు.గణిత సమస్యను పరిష్కరించినట్లే జీవితంలోని ప్రతి సమస్యను ప్రశాంతంగా విశ్లేషించి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే ఏ సవాలునైనా అధిగమించవచ్చని డీసీపీ ఏ.భాస్కర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,ఐపీఎస్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.





## రాములపల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్ 30**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని రాములపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా పౌర హక్కుల దినో త్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్ జమున మాట్లా డుతూ గ్రామంలో కుల నిర్మూ లనకై ఎస్సీ ఎస్టీ చట్టాలుఉన్నా యని ఎస్సిలను ఎవరైనా కులం పేరుతో కించ పరిచి నచో కులం పేరుతో దూషిం చిన గాని బాధిత ప్రజలు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచిం చారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాం గంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించారని కులా లకు అతీతంగా సోదర భావం తో మెలగాలని ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, ఏఈఓ సరోజ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, జిపిఓ నరేష్, పోలీస్ శాఖ అధికారులు అంబేద్కర్ సంఘ అధ్యక్షులు దీకొండ మహేందర్ వార్డు సభ్యులు సుంకె అనిల్ ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్లు సిఏ మహేశుని శంకరయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పబ్లిక్ రహదారి అక్రమంగా రిజిస్ట్రేషన్

- తహసీల్దార్ నిర్లక్ష్యం పై కొత్తూరు (సి) నివాసి వీరిశెట్టి ఉపేందర్, రైతులు ఆగ్రహం..

**కురవి/ సీరోలు ( ప్రజా తీర్పు) జూన్ 30**

మండలానికే బాస్ అలాంటిది అతనే తప్పు తోవలో నడిస్తే ఆ మండల రైతులు పరిస్థితి ఏంటి..? అని ఆ మండలంలోని రైతులు గగ్గోలు పెడుతున్నారు. =వజ/ఐ×/ 309/0050/2026 అక్రమ రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ,ఆ ఆదేశాలను పూర్తిగా పక్కన పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఉమ్మడి కురవి మండలంలోని సీరోల్ మండల తహసీల్దార్ రైతుల వ్యవసాయ అవసరాల కోసం విస్తరణ చేసిన పబ్లిక్ రహదారిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు బాధిత రైతు వీరిశెట్టి ఉపేందర్,మరియు రైతులు ఆరోపించారు.గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పబ్లిక్ నిధులతో పలు దఫాలుగా అభివృద్ధి చేసిన ఈ రహదారిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం వల్ల రైతుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడిందని తెలిపారు.సీరోలు తహసీల్దార్ నిర్లక్ష్యం,తప్పుడు నివేదికలు,అధికార దుర్వినియోగమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని బాధిత రైతు వీరిశెట్టి ఉపేందర్ మరియు రైతులు ఆరోపించారు.ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని సోమవారం నాడు మహబూబాబాద్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి మరోసారి బాధిత రైతులు ఫిర్యాదు చేసి, రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ను వేడుకున్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటైన విద్య అందించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 30(ప్రజాతీర్పు ):**


జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం లోకేశ్వరం మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), రైతు వేదికలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియతో పాటు ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోజువారీ ఓపీ వివరాలు, మందుల లభ్యత, మౌలిక వసతులపై ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన రోగులను ఉన్నత స్థాయి ఆసుపత్రులకు వెంటనే రిఫర్ చేయాలని సూచించారు. చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించిన కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు, సృజనాత్మకత, చదువుపై ఆసక్తి పెంపొందేలా వినూత్న బోధనా విధానాలు అమలు చేయాలని సూచించారు. పలువురు విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించారు. అనంతరం మండల రైతు వేదికలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. మండలంలోని మొత్తం రైతుల సంఖ్య, పూర్తయిన నమోదు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంకా నమోదు చేసుకోని రైతులను గుర్తించి వారితో వ్యక్తిగతంగా సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించి పంట సాగు విధానం, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతుతో చర్చించారు. భవిష్యత్‌లో అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసీల్దార్ సూర్యారావు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల స్తూపం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### మంత్రికి వినతి పత్రం అందజేసిన హుస్నాబాద్ జేఏసీ నాయకులు

**హుస్నాబాద్ జూన్ 30 ప్రజా తీర్పు**

హుస్నాబాద్ అమరుల స్థూపం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని హుస్నాబాద్ జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. అమరుల స్తూపం స్థలంలో సర్వాయి పాపన్న, గోనెల పాపన్న, బుచ్చవ్వ అదేవిధంగా అనభేరి ప్రభాకర్ రావు తో పాటుగా తెలంగాణ సాయుధ పోరాట యోధుల విగ్రహాలు వారి చరిత్రను, తెలంగాణ అమరుల స్తూపాన్ని, అమరుల చరిత్రను, ఈ ప్రాంత పోరాటయోధుల చరిత్రను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే క్రీడామైదానాన్ని, గద్దర్, బెల్లి లలిత కళాభారతిని, రానున్న విద్యార్థి లోకానికి ఉపయోగపడే విధంగా ఆడిటోరియం నిర్మించాలని, ఈ భూమి పట్టాదారు హుస్నాబాద్ అమరుల స్థూపం అని తెలియజేస్తూ సర్వే నెంబర్ 1189, 275లలో ఉన్న సీలింగ్ భూమి పై విచారణ జరిపించి కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి, కో కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్,అయిలేని మల్లారెడ్డి, గూడ పద్మ, బీ ఆర్ ఎస్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు అన్వర్, చిత్తారి శ్రీనివాస్, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, బీ ఎస్పీ నియోజకవర్గం ఇంచార్జి పశ్చిమట్ల రవీందర్ గౌడ్, లోకసత్తా జిల్లా బాధ్యులు మల్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు విలాసాగరం గోవర్ధన్,జేఏసీ నాయకులు పెట్టెం కుమారస్వామి,నాంపల్లి సమ్మయ్య, అబ్బరబోయిన రవి,అమరుల బంధు మిత్రుల సంఘం నాయకులు గజవెల్లి మురళి, సీపీఐ నాయకులు కోహెడ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల ఆంజనేయులు, పొన్నాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియ వేగవంతం చేయండి

- బిఎల్ఏలకు దిశా నిర్దేశం,ప్రతి ఓటు చాలా ముఖ్యం.
- బిఎల్ఓలతో క్రమం తప్పనిసరిగా బూత్ ఏజెంట్లు పాల్గొనాలి.
- ఇక్కడున్న ఎమ్మెల్యే కాంట్రవర్సీలకు తప్ప,ప్రజలకు చేసింది ఏం లేదు.
- జమ్మికుంటలో సర్ ప్రక్రియలో పాల్గొన్న సుడా చైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు..

**జమ్మికుంట జూన్ 30 ప్రజాతీర్పు**



ప్రతి బూత్ కి సంబంధించి ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని,బూత్ లెవెల్ ఆఫీసర్ వచ్చినప్పుడు ఓటర్లకు వారి అనుమానాలు నివృత్తి చేయడానికి బిఎల్ఏ లు కృషి చేయాలని,ఓట్ల సమగ్ర సవరణలో జాగ్రత్తగా ఉండాలని కరీంనగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలోని 4,5,19,27,28,30 వార్డులలో బూత్ కో ఆర్డినేటర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లతో ఓటు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలో తిరుగుతున్న సమయంలో ఓటర్లు పలు ప్రశ్నలు వేయగా వాటికి బూత్ లెవెల్ ఆఫీసర్లతో మాట్లాడి అనుమానాలు నివృతి చేసే విధంగా మాట్లాడారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి పది బూత్ లకు ఒక్కరితో జమ్మికుంట పట్టణానికి 4గురు కో ఆర్డినేటర్లు నియమించడం జరిగిందని,వారు నిరంతరం ఏజెంట్లతో సమన్వయం చేస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఇక్కడున్న ఎమ్మెల్యే కాంట్రవర్సీలకు తప్ప,ప్రజలకు చేసింది ఏది లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను విమర్శించే ముందు 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు మేం చేసిన పనులు ఎందుకు చేయలేదో ఆత్మ విమర్శన చేసుకోవాలని మండిపడ్డారు. కాళేశ్వరం కట్టి లక్షల కోట్లు దోచుకొని, కూళేశ్వరంగా మార్చి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా హామీలు నెరవేరుస్తూ పేదవాడి ప్రభుత్వంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజవర్గ సర్ కో ఆర్డినేటర్,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు,మున్సిపల్ కౌన్సిలర్లు,యూత్ నాయకులు, మహిళ నాయకురాలు ,,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యం తో ఆడుకుంటున్న పంచాయతీ అధికారి మురికి నీటితో పేరుకుపోయిన వీధులు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూన్ 30**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లె గ్రామం లో గత పది ఏండ్ల నుండి మురికి నీరు ఎటువెల్లక ఎక్కడివి అక్కడే నిలువ ఉండడం తో గ్రామం లో ఉన్న జనాలు నానా ఇబ్బందులు పడుతూ నిత్యం దోమలతో. మురికి వాసనతో అవస్థలుపడుతున్నారు. వర్ష కాలం కావడం తో ఈ సమస్య మరింత ఎక్కువైంది. కాలనీ వాసులు ఇండ్ల నుండి బయటకి రాలేని పరిస్థితి గతంలో కరెంటు మోటార్ ల తో నీరు బయటకి పంపేవారు కానీ ఇప్పుడు మోటార్ లు చెడిపోవడం తో మురికి నీరు ప్రధాన రహదారుల పై చేరి వర్షం నిరుకూడా చేరడం తో విధుల్లో నడవలేని. ఇండ్లలో ఉండలేని పరిస్థితి. ప్రజలు. చిన్న పిల్లలు. వృద్ధులు ఈ వాసన కు దోమలకు రోగాలు బారిన పడుతున్నారు. ఈ సమస్య మీద పంచాయతీ అధికారిని గ్రామస్తులు వివరణ అడగగా పంచాయతీ లో నిధులు లేవని నిర్లక్ష్య సమాధానం చెప్పి దాటేస్తున్నారు. దయచేసి మా గ్రామం లో ఈ మురికి నీటి సమస్య ను పరిష్కారం చేయాలని ప్రభుత్వ అధికారులని . అలాగే ఆరోగ్య శాఖ ను వేడుకుంటున్న రాపల్లె గ్రామస్తులు.

## కూల్చివేత కేవలం డ్రామానా?..కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జాదారులు

- సుద్దకుంట భూ ఆక్రమణలకు అధికారుల అండా?
- హైడ్రా-ఇరిగేషన్-రెవెన్యూ-మున్సిపల్ శాఖలపై స్థానికుల ఆరోపణలు

**బోడుప్పల్, జూన్ 30 ( ప్రజాతీర్పు)**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో ఉన్న సుద్దకుంట చెరువు శిఖం భూమిగా స్థానికులు పేర్కొం టున్న ప్రాంతంలో మళ్లీ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు రెండేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణా లను అధికారులు కూల్చి వేసిన ప్పటికీ, ప్రస్తుతం మళ్లీ నిర్మాణాలు జరుగు తున్నాయని స్థానికులు చెబుతు న్నారు. ఈ వ్యవహారంలో హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల పనితీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలో సంబంధిత శాఖలు ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ శాఖ స్పందించాల్సి ఉందని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ శాఖ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కొంతమంది అధికారులు అక్రమాలకు సహకరిస్తున్నారనే, ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలను కూడా స్థానికులు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చెరువు శిఖం భూమి స్వరూపాన్ని సంబంధిత శాఖలు తక్షణమే పరిశీలించి, ఒకవేళ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు స్పందించి తమ వైఖరిని వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు



## లెంకలపల్లి శరత్ కుమార్కు ఘన సన్మానం

### జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**జమ్మికుంట, జూన్ 30 ప్రజాతీర్పు**

జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్ను జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... నూతన అధ్యక్షుడి నాయకత్వంలో జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో, సంఘం బలోపేతంలో తమ క్లబ్ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అయిత శ్రీలత, సెక్రటరీ చొక్కారపు జ్యోతి, ట్రెజరర్ మద్ది సురేఖ, జెడ్.సి. స్వామిశెట్టి అఖిలాండం, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆందోళన

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధులు) జూన్ 30**

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించేది సంక్షేమం కాదు అని వారి హక్కుగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ ఉఅదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సిఎస్ సి ద్వారా చేస్తున్న హెల్త్ టెస్టులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందిస్తున్న సహజ మరణం క్రింద ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, 60 ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శారదకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ శ్రీను,లాలు మేస్త్రి సత్యం మేస్త్రి, సత్తి మేస్త్రి, బడుగుల వెంకన్న మేస్త్రి, మాధవరావు మేస్త్రి, తదిరులు ఉన్నారు

## పాక్లో మేం భాగం కాదు.. పాకిస్థాన్కు పీవోకే నిరసనకారుల హెచ్చరిక

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు మంగళవారం నాటకీయ మలుపు తీసుకుంది. పీవోకే పాకిస్థాన్లో భాగమే కాదంటూ నిరసనకారులు ప్రకటించారు. ఈ ప్రాంతానికి అత్యవసర ఆహార పదార్థాల నిలిపివేతను కనుక ఇస్లామాబాద్ కొనసాగిస్తే తాము ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటామని వారు హెచ్చరించారు. ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద పాకిస్థాన్ అధికారులు ఈ నెల ప్రారంభంలో జమ్ము కశ్మీర్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ)పై నిషేధం విధించడంతో ఆ సంస్థ ఆధ్వర్యంలో పీవోకేలోని రావల్కోట్ ఈద్గా గ్రౌండ్లో నిరసనకారులు తమ ఆందోళనను కొనసాగించారు. 'పీవోకేలోని రావల్కోట్, మీర్పూర్ నివాసితులు అసలైన కశ్మీరీలు కాదు' అంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల ప్రకటించడంపై వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా రేషన్, అత్యవసరాల సరఫరాలో ప్రభుత్వం కల్పిస్తున్న ఆటంకాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరులను పాకిస్థాన్ ప్రభుత్వ మూకుమ్మడిగా శిక్షిస్తున్నదని వారు ఆరోపించారు.



## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఖానాపూర్లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**మంథని, జూన్ 30 (ప్రజాతీర్పు)**

ఖానాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణం రేగళ్ల సతీష్ ఇంటి వద్ద నుంచి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తికావాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సహకారంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు.



## గురుకుల పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకం

- తల్లి దండ్రుల నమ్మకాన్ని ఉపాధ్యాయులు నిలబెట్టాలి
- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు..
- మల్లాపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి..

**(జంగ మహేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి) ధర్మారం జూన్ 30**

గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుందని ఇందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులే ప్రధాన కారణం అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గురుకుల పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనం మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు స్టోర్ రూమ్ ను మంత్రి పరిశీలించారు. మల్లాపూర్ గురుకుల పాఠశాలకు సరఫరా చేసిన సన్న బియ్యాన్ని మంత్రి పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువ ఉన్నందున బియ్యాన్ని వెనక్కి తీసుకొని సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని పంపించాలని పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల అధికారికి మంత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకుల పాఠశాలలో 27 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల వస్తువులను అందించడానికి చర్యలు తీసుకున్నారని మంత్రి వివరించారు. గురుకుల పాఠశాలలో మైనర్ రిపేర్ల కోసం రూ. 69 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలో పై తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుంది అని ఎందుకు తగ్గట్టుగా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందని అందించాలని ఈ సందర్భంగా మంత్రి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురుకుల పాఠశాలను మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక నిధులు తీసుకువస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లనాయక్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ రైతుల కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తుంది

### రైతు భరోసా నిధులు విడుదల సందర్భంగా రైతు వేదిక లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 30 (ప్రజా తీర్పు)**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మీర్జాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వయంగా వారు రైతు, మా అందరికీ ఆదర్శం అన్నారు.రైతు భరోసా వానా కాలం పంట కి 9 రోజులో రూ.9 వేల కోట్లు విడుదల చేయడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సహచర మంత్రులు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ,మాజీ సహచర పార్లమెంట్ సభ్యులు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,వివిధ ప్రజా ప్రతినిధులు రైతుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఏరువాక పౌర్ణమి ప్రారంభం అయింది. రైతులకి బాసటగా ఉండాలని రైతు భరోసా కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సభ ఖమ్మం మధిర లో జరగాల్సింది కానీ అక్కడ వర్షాల దృష్ట్యా సభ ని శిల్పా కల వేదికకు మార్చడం జరిగిందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 30 నెలలో రూ.27 వేల కోట్లు రైతులకు రైతు భరోసా రూపం లో ఇవ్వడం జరిగిందని, ఇది గాక సన్న వడ్ల కి బోనస్, విత్తనాలు సరఫరా మరియు ఇతర కార్యక్రమాలు చేస్తూ ఈ ప్రభుత్వం రైతు పక్షపతిగా కొనసాగుతుందన్నారు. మా ప్రాంతం లో చాలా మంది ఆయిల్ పామ్ తోటలు వేస్తున్నారు. ఇంకా కూడా హుస్నాబాద్ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. అదే విధంగా మా ప్రాంతంలో చాలా మండలాలో యూరియా కి సబంధించి యాప్ ని ఆపరేట్ చేయగలిగిన అయిదుగురు తో రైతు వేదికలు ,గ్రామంలో యువకులను తయారు చేశామని, యాప్ ద్వారా రైతులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేయడం కావచ్చు ఇతర సమస్యల పై అవగాహన చేపిస్తున్నామని తెలిపారు. తప్పకుండా ప్రజా పాలన ప్రభుత్వం లో పెద్దలు తుమ్మల నాగేశ్వర్ రావు ,ముఖ్య మంత్రి రేవంత్ ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతాంగం కోసం మరిన్ని సేవలు కొనసాగుతాయని ఆకాంక్షించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించిన అంశంలో కూడా ఇంచార్జ్ మంత్రి గా తుమ్మల నాగేశ్వర్ రావు చొరవ చూపాలని రైతులందరి పక్షాన మరోసారి కోరుతున్నానని అన్నారు.




## రెండోరోజూ నష్టాల్లో సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పలు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరిగే చర్చలపై అనిశ్చితి నెలకొనడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చింది. ఒక దశలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 249.70 పాయింట్లు కోల్పోయి 76,478.67 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 80.50 పాయింట్లు కోల్పోయి 23,865.75 వద్ద స్థిరపడింది. దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం మార్కెట్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఐటీసీ, హెచ్‌యూఎల్ షేర్లు భారీగా నష్టపోయాయి. కానీ, మారుతి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు దిద్దుబాటునకు గురయ్యాయని, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ ట్రెండింగ్‌ను మరింత నష్టాల్లోకి నెట్టాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా ఐటీ సూచీ అత్యధికంగా 2.62 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్, యుటిలిటీ, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగ సూచీ నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ, రియల్టీ, సర్వీసెస్, కన్జ్యూమర్ డ్యూరబుల్, హెల్త్‌కేర్, క్యాపిటల్ గూడ్స్, కమోడిటీస్ రంగ సూచీలు లాభాల్లోకి వచ్చాయి.




## జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

### సీజీఎస్టీ ప్రిన్సిపల్ కమిషనర్ రాకేశ్ గోయల్

ఒకే దేశం -- ఒకే పన్ను -- ఒకే మారెట్ అనే నినాదంతో ప్రవేశపెట్టిన జీఎస్టీ దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిందని, పాత పన్నుల విధానంలో ఉన్న సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ఇది ఆవిష్కరించిందని సీజీఎస్టీ ప్రిన్సిపల్ కమిషనర్ రాకేశ్ గోయల్ అన్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చి తొమ్మిదేండ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఈరోజు దేశంలో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు అవుతున్నాయని, ఈ నిధులే దేశ మౌలిక సదుపాయాలు, డిజిటల్ వ్యవస్థకు, ప్రజా సంక్షేమ పథకాలకు ఇంధనంగా మారుతున్నాయని అన్నారు. పన్ను అనగానే చాలామంది అదో పెద్ద సంక్లిష్టమైన ప్రక్రియ అనుకుంటారు.. కానీ జీఎస్టీ ముఖ్య ఉద్దేశం సరళీకరణ మాత్రమేనని, టెక్నాలజీని ఉపయోగించి ఈ-ఇన్వాయిస్, ఈ-వే బిల్లులతో మానవ తప్పిదాలు, అవినీతిని అరికట్టగలిగామని తెలిపారు. ఈ నూతన పన్ను విధానం రాకతో సరికొత్తగా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని, జీఎస్టీ నిపుణులకు భారీ డిమాండ్ నెలకొన్నదన్నారు.


## వెండి పరుగులు




గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన వెండి ధరలు ఒక్క సారిగా భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.6 వేలు ఎగబాకి రూ.2.30 లక్షలకు చేరుకున్నది. కానీ, బంగారం ధరలు మరింత తగ్గాయి. డిమాండ్ పడిపోవంతో న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.800 తగ్గి రూ.1,45,800కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,46,600 గా ఉన్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం






- రైతుల నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు జమ చేశాం...
- మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించాం...
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 30**

రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 ఓట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్, 2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, హైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.




## సూర్యాపేట జిల్లా పోలీసు సీజ్ చేసిన 227.18 కేజీల గంజాయి నిర్వీర్యం

- జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వం, కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్వీర్యం.
- పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు.
- కె.నరసింహా ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 30**

29 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 227.18 కేజీ గంజాయినీ ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ఈరోజు యాదాద్రి జిల్లా లో గల తుక్కాపుర్ గ్రామం లోగల రోమా ఇండస్ట్రీస్ నందు యాజమాన్యం, సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సాక్షుల సమక్షంలో గంజాయిని నిర్వీర్యం చేసి బూడిద చేయడం జరిగినది అని డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు తెలిపినారు. పర్యావరణానికి, ప్రజా జీవనానికి ఎలాంటి హానీ కలగకుండా జాగ్రత్తలు తీసుకుని నిర్వీర్యం చేయడం జరిగినది అన్నారు. దీనివిలువ 1 కోటి పైనే ఉంటుంది అన్నారు. డ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యత. డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరం అని ఎస్పి అన్నారు. గంజాయి నివారణ లో జిల్లా పోలీసు కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగం కు సంభందించి పోలీసులకు, డయల్ 100, 112, 1908 కు సమాచారం ఇవ్వాలి అన్నారు. డగ్స్, గంజాయి వియోగించే వారిని, వ్యాపారం చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపినారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.




## చిన్నమొత్తాలపై వడ్డీరేట్లు యథాతథం

చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. జూలై 1, 2026 నుంచి సెప్టెంబర్ 30లోపు ఈ నూతన వడ్డీరేట్లు అమల్లో ఉండనున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. వరుసగా వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయకపోవడం ఇది తొమ్మిదో సారి కావడం విశేషం. దీంతో సుకన్య సమృద్ధి స్కీమ్ కింద 8.2 శాతం వడ్డీరేటును చెల్లిస్తుండగా, ఇదే స్కీం కింద మూడేండ్ల కాలపరిమితి డిపాజిట్లపై 7.1 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది. అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 7.1 శాతం, పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ డిపాజిట్ స్కీమ్‌పై 4 శాతం, కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం వడ్డీని చెల్లిస్తున్నది.

## ఉబర్ అంబులెన్స్ సేవలు



ప్రముఖ రైడ్ సేవల సంస్థ ఉబర్.. భద్రతా ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా భద్రత ఫీచర్స్‌తోపాటు 'రీకార్డ్ మై రైడ్' పేరుతో నూతన సేవలను అందుబాటులోకి తీసకొచ్చింది. అత్యవసర సేవలను మరింత విస్తరించడంలో భాగంగా ఈ నూతన సేవలను విస్తరించినట్టు, ఈ సేవల కోసం మెడికల్ లాజిస్టిక్ సేవలను కూడా తీసుకొచ్చినట్లు తెలిపింది.

# ఎరువుల పూర్తి బాధ్యత కేంద్రానిదే

- తెలంగాణలో కొరత లేకుండా చూడాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 30 ప్రజా తీర్పు**



ఎరువుల పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని కాబట్టి తెలంగాణలో ఎరువుల కొరత లేకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ లో జరుగుతున్న ఓటరు సవరణ ప్రక్రియలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. మీడియా ముందు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి విద్యుత్, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించి రైతులకు అనుగుణంగా పని చేస్తుంటే, ప్రతిపక్షాలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ నిర్వీర్య పరుస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఎరువుల తయారీ అనేది కేంద్రం ఆధీనంలో ఉండే పని. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా ఎరువులను తయారు చేసుకోలేవు. ఎరువుల శాఖ కూడా తయారుచేసిన తరువాత పంపించేది మరియు సరఫరా చేసేది కూడా వాళ్లే. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు ఉద్దేశపూర్వకంగా సరఫరాను తగ్గించి తెలంగాణలో బీజేపీ లేదు కాబట్టి సతాయించాలని వాళ్ల ఉద్దేశమని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు సంబంధించి సీఎం తో పాటు మంత్రులను అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. అయినా కూడా ఎరువులకు సంబంధించి రైతులు ఇక్కడ ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుందని, స్పందించడం లేదన్నారు. 8 మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉండి కూడా కేంద్రం వద్ద కొట్లాడి తీసుకురావాల్సింది పోయి నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని విమర్శించారు. వచ్చేసారి అధికారం మాదే అని మాట్లాడే బీజేపీ నాయకులు ఎరువుల విషయంలో ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు? బీజేపీ నిర్లక్ష్యం చేయకుండా తెలంగాణ రైతుల పట్ల వివక్ష చూపెట్టకుండా ఎరువుల కొరత లేకుండా చేయాలన్నారు. నిధుల పట్ల వివక్ష చూపిస్తూ, తెలంగాణ ఏర్పాటు పట్ల అపహస్యం చేస్తూ ఉండడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని,ఎరువుల విషయంలో ఏమాత్రం ఇబ్బంది కలిగిన బీజేపీ నాయకుల ఇండ్ల ముందు ధర్నా చేయడానికైనా సిద్ధమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తుందన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం 2018-19 వర్షాకాలంలో మొదటిసారి రైతుబంధు రూ. 4000 వేలు ఇచ్చి తర్వాత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎస్ఎంఎస్ ల రూపంలో గలగల మోగించారన్నారు. అప్పుడు రైతు బంధు పూర్తి చేయడానికి 4 నెలల 5 రోజుల సమయం పట్టిందని, యాసంగిలో రైతుబంధు పూర్తి చేయడానికి 5 నెలల 11 రోజుల సమయం పట్టిందని చెప్పారు. 2021-22 లో రింగ్ రోడ్డును 30 సంవత్సరాలకు అమ్మి ఆ పైసలతో రైతుబంధు ఇచ్చారని అన్నారు. 2023-24 లో మూడు నెలల 23 రోజులు పట్టిందని,బీఆర్ఎస్ 10 సంవత్సరాల్లో రూ. 73 వేల కోట్లు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 2025లో 9 రోజుల్లో వేశామన్నారు. 2026 లో రెండు ఎకరాలకు వేశామని ఇప్పటివరకు 30 నెలల్లో రూ.27 వేల కోట్లు రైతాంగానికి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించిన ఆప్ కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందే. ప్రతి రైతు వేదిక వద్ద ఏ ఈ వో లు రైతులకు ఇబ్బందులు తలెత్తితే సహాయం చేయాలని సూచించారు. ఎల్ ని నో ప్రభావం వల్ల వాతావరణంలో మార్పులు రావడం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులు చెబుతున్న కారణంగా వీలైనంతవరకు రైతులు ఆలోచించి ఇబ్బందులు పడకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఓటరు సవరణ ప్రక్రియ కాంగ్రెస్ ప్రజాస్వామికంగా జరుపుతుంది. 2002 లో అర్హత కలిగిన ఒక్క ఓటు పోవద్దని చెప్పాం. కానీ ఇవాళ బీజేపీ పశ్చిమ బెంగాల్,బీహార్ రాష్ట్రాల్లో వారికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించే కార్యక్రమం చేస్తుంది. భారత్ లో ఒక కోటి ఓట్లు, తెలంగాణలో 61 వేల ఓట్లు తటస్థంగా ఉన్నాయి. అందువల్ల పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులు గ్రామాల్లో తిరిగి ఒక్క ఓటు కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి చూడాలన్నారు. బి ఎల్ ఏ, బి ఎల్ ఓ లు అధికారులతో సమన్వయపరచుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకొని కాపాడుకోవాలని కోరారు.

# అశ్వారావుపేట అభివృద్ధి శిల్పి తాటి వెంకటేశ్వర్లు

- పామాయిల్ ఫ్యాక్టరీ నుంచి ఏకలవ్య పాఠశాలల వరకు...
- చెరువుల పునరుద్ధరణ నుంచి ఇంటింటికీ మంచినీటి వరకు

అభివృద్ధి ముద్ర

**అశ్వారావుపేట, జూన్ 30 (ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. గిరిజన, గిరిజనేతర ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు నియోజకవర్గ రూపురేఖలను మార్చేశాయి. వ్యవసాయం, విద్య, తాగునీరు, రవాణా, ఉపాధి, గిరిజన సంక్షేమం వంటి ప్రతి రంగంలోనూ ఆయన చూపిన చొరవ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులకు దోహదపడింది.

### రైతుల ఆర్థికాభివృద్ధికి పామాయిల్ ఫ్యాక్టరీ

అశ్వారావుపేట నియోజకవర్గంలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను గుర్తించిన తాటి వెంకటేశ్వర్లు అప్పారావుపేటలో అత్యాధునిక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేసి రైతుల కలను సాకారం చేశారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా వేలాది మంది రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గాయి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరిగాయి.

### మిషన్ కాకతీయతో చెరువులకు జీవం

వ్యవసాయం ఆధారంగా జీవించే రైతాంగానికి సాగు నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని మిషన్ కాక ీయ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయ డంలో తాటి వెంకటేశ్వర్లు కీలక పాత్ర పోషించారు. కోట్లాది రూపాయల నిధులతో చెరువుల పూడికతీత, కట్టల బలో పేతం, ఫీడర్ కాలువల అభివృద్ధి చేపట్టారు. దీని ఫలి తంగా భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టం మెరుగుపడింది. గతంలో నీటి కొరతతో ఇబ్బం దులు ఎదుర్కొన్న రైతులకు ఇది ఎంతో ఉపశమనం కలి గించింది.

### గిరిజన విద్యాభివృద్ధికి గిరిజన డిగ్రీ కాలేజీ ఏకలవ్య పాఠశాలలు

గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో అశ్వారావుపేట నియోజకవర్గంలో గిరిజన డిగ్రీ కాలేజీ,ములకలపల్లి, గడుగులపల్లి ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కృషి చేశారు. ఈ విద్యాసంస్థలు నేడు గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిస్తున్నాయి. వసతి, భోజనం, ఆధునిక విద్యా సౌకర్యాలతో వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తున్నారు.

### మిషన్ భగీరథతో శాశ్వత తాగునీటి పరిష్కారం

వేసవి కాలంలో తాగునీటి కోసం గ్రామాల ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తించిన తాటి వెంకటేశ్వర్లు మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయడంలో ముందుండారు. మారుమూల తండాలు, గూడెలు, గ్రామాల వరకు పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మహిళలు, చిన్నారులు నీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన అవసరం లేకుండా పోయింది.

### రోడ్లు, బ్రిడ్జిలతో రవాణా రంగానికి ఊపు

నియోజకవర్గ అభివృద్ధికి రవాణా వ్యవస్థ కీలకమనే భావనతో కోట్లాది రూపాయల నిధులను రాబట్టి ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేశారు. వాగులు, వంకలపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఏర్పడే ఇబ్బందులు తొలగిపోయాయి. అనేక గ్రామాలు ప్రధాన రహదారులతో అనుసంధానమై అభివృద్ధి బాట పట్టాయి.

### గిరిజన రైతుల హక్కుల కోసం పోరాటం

తరతరాలుగా పోడు భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు హక్కులు కల్పించాలని ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చారు. పోడు భూముల పట్టాల మంజూరు కోసం పలుమార్లు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి గిరిజన రైతులకు అండగా నిలిచారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి విషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు.

### పట్టణాల సుందరీకరణకు చర్యలు

అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రాలను ఆధునికీకరించాలనే లక్ష్యంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రతిపాదనలు సమర్పించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో అశ్వారావుపేటలో ఆర్టీవో సబ్ ఆఫీస్ ఏర్పాటుకు కృషి చేసి విజయవంతమయ్యారు.

### సీతారామ ప్రాజెక్టులో రైతులకు అండ

సీతారామ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ చేపట్టిన సమయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందేలా అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించారు. రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసలు అందుకుంది.

### అభివృద్ధి అంటే తాటి వెంకటేశ్వర్లు అనే గుర్తింపు

తన పదవీ కాలంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అశ్వారావుపేట నియోజకవర్గానికి కొత్త దిశను చూపించాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ముందస్తు ఎన్నికల కారణంగా కొన్ని ప్రాజెక్టులు మధ్యలో నిలిచిపోయినప్పటికీ, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నేటికీ ప్రజలకు ఉపయోగ పడుతున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, విద్యా రంగ బలోపేతం, తాగునీటి సమస్య పరిష్కారం వంటి అంశాల్లో తాటి వెంకటేశ్వర్లు చేసిన కృషి అశ్వారావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.





## ఫైనల్‌కు ఆసీస్.. సెమీస్‌లో విండీస్ ఓటమి

మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆరుసార్లు చాంపియన్ ఆస్ట్రేలియా రికార్డు స్థాయిలో ఏడోసారి ఈ టోర్నీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఓవల్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన ఏకపక్ష మ్యాచ్‌లో కంగారూలు.. 8 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించారు. మ్యాచ్‌లో మొదట విండీస్.. 20 ఓవర్లకు 125/7కే పరిమితమవగా ఛేదనను ఆసీస్.. 13 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తిచేసింది. మొదట బంతితో విండీస్‌ను కట్టడిచేసిన ఆష్లీ గార్డ్‌నర్ (2/13) తర్వాత బ్యాట్ (35 నాటౌట్)తోనూ సత్తాచాటింది. బెత్ మూనీ (61 నాటౌట్) అర్ధ సెంచరీ సాధించింది.



## పరాగ్వే, మొరాకో షూట్.. జర్మనీ, నెదర్లాండ్స్ ఔట్..!

సాకర్ ప్రపంచకప్ నాకౌట్ రౌండ్ మొదలైన తొలి రోజే సంచలనాలకు వేదికైంది. ఫుట్‌బాల్ ప్రపంచంలో తిరుగులేని శక్తులుగా గుర్తింపు పొందిన యూరప్ మేటి జట్లు జర్మనీ, నెదర్లాండ్స్‌కు ఊహించని షాక్ తగిలింది. రెండు వేర్వేరు థ్రిల్లింగ్ రౌండ్–32 మ్యాచ్‌ల్లో పెనాల్టీ షూటౌట్స్ వాటి కొంపముంచాయి. నాలుగు సార్లు ప్రపంచ చాంపియన్ అయిన జర్మనీని పరాగ్వే షూట్ చేయగా.. బలమైన నెదర్లాండ్స్ జట్టును మొరాకో టోర్నీ నుంచి ఇంటికి పంపింది. ఈ చారిత్రాత్మక విజయాలతో పరాగ్వే, మొరాకో ప్రిక్వార్టర్ ఫైనల్ దూసుకెళ్లాయి. ఈ గెలుపుతో 2002 ప్రపంచకప్ నాకౌట్‌లో జర్మనీ చేతిలో ఎదురైన ఓటమికి పరాగ్వే 24 ఏండ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకుంది. మరోవైపు కనీసం ప్రిక్వార్టర్స్ చేరకుండానే డచ్ టీమ్ తొలిసారి ఫిఫా కప్‌లో పోరాటం ముగించింది. ఫిఫా ర్యాంకింగ్స్‌లో 34వ స్థానంలో ఉన్న పరాగ్వే ఈ ప్రపంచకప్‌లోనే అతిపెద్ద సంచలనం సృష్టించింది.






## విభిన్న కథతో హ్యాంగ్‌మెన్

బ్రహ్మాజీ ప్రధానపాత్రలో నటించిన విభిన్న కథాచిత్రం 'హ్యాంగ్‌మెన్'. విహాన్ దర్శకుడు. వి.శ్రీకాంత్ మైసూర్, వీహెచ్ రావు నిర్మాత. ఈ నెల 3న నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. పద్మశ్రీ డా.బ్రహ్మానందం, నందినీరెడ్డి, అద్దంకి దయాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'ఇలాంటి ఓ విభిన్నమైన కథకు కథానాయకుడిగా నన్ను అనుకున్న దర్శకుడు విహాన్‌కి రుణపడి ఉంటాను' అని నటుడు బ్రహ్మాజీ అన్నారు. హార్డ్ హిట్టింగ్‌గా ఉండే సినిమా ఇదని, ఇది ఇప్పటివరకూ రాని కొత్త సబ్జెక్ట్ అని దర్శకుడు విహాన్ తెలిపారు. ఇంకా అజయ్ మైసూర్, ఉదయ్ గుర్రాల, రూపక్, రియల్ హ్యాంగ్‌మెన్ పవన్, సంగీత దర్శకుడు కమ్రాన్, ఎడిటర్ కార్తీక్, శశికిరణ్ కూడా మాట్లాడారు.



## టాలీవుడ్‌కి గుడ్ బై చెప్పేసిన ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె చాలా పాపులర్ గురూ..

ఈ ఫొటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? ఒకప్పుడు ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి అలరించింది. బడా హీరోల సరసన నటించి తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. కానీ కొన్నాళ్లుగా హిందీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అమ్మడు. స్టార్ హీరోల సరసన సినిమాలు చేసినా కూడా ఈ అమ్మడికి అంతగా అవకాశాలు అందుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది కానీ అక్కడ కూడా మెప్పించలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తాప్సీ. ఒకప్పుడు తెలుగులో రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి స్టార్ డమ్ అందుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే హిందీ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు పెట్టింది పేరుగా గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. కేవలం గ్లామర్ తోనే కాదు నటనతోనూ మెప్పించింది ఈ బ్యూటీ. ఇదిలా ఉంటే తాప్సీ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని బీ టౌన్‌లో టాక్ వినిపిస్తుంది. ఈ వార్తల్లో నిజమెంత అన్నది తెలియదు కానీ బాలీవుడ్ లో ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది. ఇటీవలే ఈ ముద్దుగుమ్మ అస్సి అనే సినిమా చేసింది. ఈ సినిమా తప్ప మరో సినిమా అనౌన్స్ చేయలేదు తాప్సీ. అలాగే ఎక్కడా కూడా పెద్దగా కనిపించడం లేదు.. సోషల్ మీడియాలోనూ పెద్దగా హడావిడి చేయడం లేదు. దాంతో తాప్సీ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఇటీవల బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు. వరుసగా సినిమాలు చేయకుండా ఆచితూచి సినిమాలు చేస్తుంది తాప్సీ.



## 'ఓజీ-2'లో నాయికగా?

అగ్ర కథానాయిక పూజాహెగ్డే కొంతకాలం పాటు తెలుగు సినిమాకు దూరంగా ఉంది. బాలీవుడ్‌పై దృష్టి పెట్టిన ఈ సొగసరి అక్కడ వరుస ఫ్లాపులు పలకరించడంతో మళ్లీ దక్షిణాది బాట పట్టింది. ప్రస్తుతం తెలుగు, తమిళంలో భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ అమ్మడు తొలిసారి పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తో జోడీ కట్టబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే... బ్లాక్‌బస్టర్ మూవీ 'ఓజీ'కి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. మరోవైపు కథానాయిక అన్వేషణలో కూడా చిత్రబృందం ఉన్నట్లు తెలిసింది. ఈ రేసులో పూజాహెగ్డే పేరు ప్రముఖంగా వినిపిస్తున్నదని, ఆమెనే ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నది ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఈ విషయంలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం పూజాహెగ్డే తెలుగులో దుల్కర్ సల్మాన్ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020